# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కాకినాడ | సంపుటి:01 | సంచిక:90 | బుధవారం | ఏప్రిల్ 16, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


లోపలి పేజీలో



వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని పుష్పయాగం



# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో మంత్రివర్గం పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ...రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

పవన్, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం

విశాఖలోని ఐటీహిల్ -3 పైన టీసీఎస్‌కీ 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

మిగతా 2లో

# మత్స్యకారులకు రూ. 20 వేల సాయం

## ఈ నెల 26న సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు సాయం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. చేపల వేటనిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన కూటమి సర్కార్... ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళ్తుంది. తాజాగా వేటనిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు సాయం అందజేస్తామనే హామీని నెరవేర్చేందుకు ముహూర్తం ఖరారు అయింది. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది.ఈ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజనేయ స్వామిలు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రాయుడు మాట్లాడుతూ... చేపల వేటనిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు భృతి ఇస్తామని హామీ ఇచ్చామని, ఆ సాయాన్ని ఈ నెల 26న సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించనున్నామని తెలిపారు.

''చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు గతంలో అందిస్తున్న రూ. 10 వేల సాయాన్ని రూ. 20 వేలకు పెంచి అందజేస్తామని ఎన్నికల సమయంలో చెప్పాం.

మిగతా 2లో

# నేషనల్ హెరాల్డ్ కేసు..సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహు ల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చార్జిషీట్ దాఖలు చేసింది. సోనియా గాంధీని ఏ1గా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా ఉన్న రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ పేర్కొంది. ఈ చార్జిషీట్‌ను ఏప్రిల్‌లో సమర్పించారు. అయితే ఈ చార్జిషీట్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే పరిశీలించి తదుపరి విచారణ కోసం ఏప్రిల్ 25కి కేసును వాయిదా వేశారు.''ప్రస్తుత ప్రాసిక్యూషన్ ఫిర్యాదును ఏప్రిల్ 25న ఈ కోర్టు ముందు విచారణకు తీసుకుంటారు. ఆ సమయంలోఈడీ, ఐవో తరపు ప్రత్యేక న్యాయవాది కేసు డైరీలను కోర్టు పరిశీలన కోసం సమర్పించేలా చూస్తారు'' అని న్యాయమూర్తి అన్నారని పీటీఐ రిపోర్టు చేసింది.ఈ చార్జిషీట్‌లో కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబేలను కూడా నిందితులుగా ఈడీ పేర్కొంది. అలాగే నిందితుల జాబితాలో దివంగ త మోతీ లాల్ వోహ్రా, దివంగత ఆస్కార్ ఫెర్నాండెజ్ కూడా ఉన్నారు.ఇక, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సంబంధించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కి చెందిన రూ.700 కంటే ఎక్కువ విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ చర్యలు ప్రారంభించిన కొన్ని రోజుల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ ఆస్తులు ఢిల్లీ, ముంబై, లక్నోలో ఉన్నాయి. వాటిలో దేశ రాజధానిలోని బహదూర్ షా జాఫర్ మార్గ్‌లోని ఐకానిక్ హెరాల్డ్ హౌస్ కూడా ఉంది.నేషనల్ హెరాల్డ్ ప్రచురణకర్త అయిన ఏజేఎల్... యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంలో ఉంది. సోనియా, రాహుల్ గాంధీలు ఈ కంపెనీలో ఒక్కొక్కరికి 38 శాతం వాటాను కలిగి ఉన్నారు.

## ధీటుగా ఎదుర్కోలేకపోతున్నారు... మంత్రులకు సీఎం చంద్రబాబు క్లాస్

2

# మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

మద్యం కుంభకోణం ఆరోపణల కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 18న విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది.


వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా దర్యాప్తునకు సిట్‌ను ఏర్పాటు చేసింది.ఇక మద్యం కుంభకోణంపై సిట్ ఇప్పటికే కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో సోమవారం సోదాలు చేసింది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో 50 మంది సిట్ అధికారులు ఇందులో పాల్గొన్నారు.

ఈ కేసులో కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి మూడుసార్లు అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన విచారణకు హాజరు కాలేదు. ఆయనను విచారిస్తే ఈ స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈరోజు విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది

లోపలి పేజీలో

## ప్రతిబింబంతో పిట్ట పోరాటం..!





## నెల రోజులే టైం.. మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోండి



-ఆర్.అండ్.బి. అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

## వెలుగులోకి 16వ శతాబ్దం నాటి వీరగల్లు





## ప్రజల భవిష్యత్తు నీటి అవసరాలను తీర్చేందుకు బాధ్యతగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే బడేటి చంటి





# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి దశలో పలువురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను కూడా అందజేసింది. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు నిర్మాణ పనులను మొదలుపెట్టారు. ఈ పథకంలో భాగంగా ఇంటి నిర్మాణా నికి రూ. 5 లక్షలు ప్రభుత్వం ఇవ్వనుండగా... తొలి విడతలో బేస్‌మెం ట్ లెవల్ పూర్తిచేసుకున్న లబ్దిదారులకు రూ. లక్ష అందజేయనున్నట్టుగా చెప్పిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా పలువురు లబ్దిదారులకు ఫస్ట్ విడత కింద రూ. 1 లక్ష చొప్పున చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు.

ఇదిలాఉంటే, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం (ఏప్రిల్ 12) రోజున ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు.

మిగతా 2లో

## శ్రీ యజ్ఞ వల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభలు



ప్రజాభూమి

## పలాసలోఆర్పిఎఫ్ పోలీస్ బ్యాకర్స్ లో నాగుపాము హల్ చల్

ప్రజాభూమి పలాస:
పలాస రైల్వే స్టేషన్ సమీప ఆర్పిఎఫ్ పోలీస్ బ్యాకర్స్ లో నాగుపాము మంగళవారం హల్ చల్ చేసింది ఆర్పిఎఫ్ కానిస్టేబుల్స్ అక్కడికి వచ్చి చూసేసరికి పూసల కొడుతూ ఉంది దానిని చూసి ఆర్ పి ఎఫ్ సిబ్బంది పరుగులు తీశారు వెంటనే అప్రమత్తమైన అధికారులు ఈస్టర్ నూట్ వైల్డ్ లైఫ్



సొసైటీని సంప్రదించడంతో స్నేక్ టార్చర్ ఓంకార్ త్యాడి చేరుకొని సుమారు 9 అడుగుల పొడవున్న నాగుపామును చాకచక్యంగా పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం

మొదటిపేజీ తరువాయి
వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

ప్రజలను రెచ్చగొట్టేలా ప్రతిపక్షం

మరోవైపు ఏపీ కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. టీటీడీ గోశాల, వక్ఫ్ చట్టం, పాస్టర్ ప్రవీణ్ మృతిపై కేబినెట్‌లో చర్చ జరిగింది. ప్రతిపక్షం ప్రజలను రెచ్చగొట్టే ప్రచారం చేసిందని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. మతపరమైన అంశాల్లో ప్రతిపక్షం ఆరోపణలను మంత్రులు ఖండించారు. ధీటుగా ఎదుర్కోలేకపోతున్నారని చంద్రబాబు క్లాస్ పీకారు. ఇలాంటి అంశాలపై మంత్రులు వెంటనే స్పందించాలని...వారి ప్రచారాన్ని తక్షణమే ఖండించాలి అని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

శాశ్వత అసెంబ్లీకి రూ.617 కోట్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ కోసం ఆర్డినెన్స్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.617 కోట్ల ఖర్చుతో శాశ్వత అసెంబ్లీ, రూ.786 కోట్ల ఖర్చుతో హైకోర్టు నిర్మాణాలు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే సీఆర్డీయే అథారిటీ తీసుకున్న మొత్తం 46 నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు , చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితోపాటు గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి... అలాగే నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఏపీఐఐసీకి భూ కేటాయింపులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

కేబినెట్ సమావేశం నుంచి బయటకు పవన్ కల్యాణ్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. కేబినెట్ సమావేశానికి హాజరై వెళ్లిపోయారు. ఆరోగ్యం సహకరించకపోవడంతో కేబినెట్ సమావేశం నుంచి బయటకు వచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. అయితే పవన్ కల్యాణ్ తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లే కేబినెట్ సమావేశం నుంచి బయటకు వచ్చారని తెలుస్తోంది.

ఇన్‌చార్జి మంత్రుల పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

ఏ శాఖ పరిధిలో మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇన్‌చార్జి మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని చెప్పుకొచ్చారు. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలని చెప్పుకొచ్చారు. సూర్యకర్ పథకం అమలు మరింత వేగం చేయాలని అన్నారు. సీఎంగా నా తొలి ప్రయాణం మొదలు పెట్టినప్పుడు హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు గుర్తుందని చెప్పుకొచ్చారు. నేడు హైదరాబాద్ అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్ నగరంగా ఉందని... వృద్ధి రేటులో ఏపీ నేడు రెండో స్థానంలో ఉండటం నా ముందు ఉన్న కొత్త సవాలు అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సవాలును అవకాశంగా భావిస్తున్నా.. మరింత కష్టపడి పని చేస్తాను అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

## ధీటుగా ఎదుర్కోలేకపోతున్నారు...

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు క్లాస్ పీకారు. మంత్రులు తమ శాఖలపై పూర్తి అవగాహన అప్రమత్తతో ఉండాలి అని సూచించారు. ప్రతిపక్ష పార్టీ రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నా మంత్రులు ధీటుగా కౌంటర్ ఇవ్వలేకపోతున్నట్లు పరోక్షంగా చెప్పుకొచ్చారు. కులమతాలను వైఎస్ జగన్ రెచ్చగొడుతున్నాడని...ఎస్వీ గోశాలలో గోవుల మరణాలు, పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రమాదం, వక్ఫ్ బిల్లుపై మతాలను రెచ్చగొడుతున్నారు అని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్ళ ముందు కనిపిస్తుందని... ఆ కుట్రలను సమర్ధంగా తిప్పికొడుతూనే ప్రజలను చైతన్య పరచాలని మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

మంత్రులు శాఖలపై అప్రమత్తంగా ఉండాలి

అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతున్న అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగున్న అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని హితవు పలికారు. ఏ శాఖ పరిధిలో మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని... బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రస్తావించారు. ఇన్‌చార్జి మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని చెప్పుకొచ్చారు. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

పవన్, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

విశాఖలోని ఐటీహిల్ -3 పైన టీసీఎస్‌కీ 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయించడానికి ఆమోదం తెలిపింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ప్లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

పవన్ కల్యాణ్‌కు అస్వస్థత

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. కేబినెట్ సమావేశానికి హాజరై వెళ్లిపోయారు. ఆరోగ్యం సహకరించకపోవడంతో కేబినెట్ సమావేశం నుంచి బయటకు వచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. అయితే పవన్ కల్యాణ్ తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లే కేబినెట్ సమావేశం నుంచి బయటకు వచ్చారని తెలుస్తోంది.

## పలాసలో అంతర్ రాష్ట్రముఠా దొంగల అరెస్టు



ప్రజాభూమి పలాస:
కాశిబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనాల్లో అరెస్టు చేసిన ముగ్గురు అంతర్ రాష్ట్రం నేరస్తులు నుంచి విలువైన సొత్తును రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి మంగళవారం వెల్లడించారు నూర్ హాసన్ ఇర్ఫాన్ అహ్మద్ గుఫూర్లుకలిసి కాశిబుగ్గ మందస వజ్ర కొత్తూరు సోంపేట ఇచ్చాపురం ప్రాంతాలలో చోరీ చేసిన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ప్రత్యేక హోదాలను ఎస్పీ ఐపీఎస్ ప్రశంసించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి
ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత నిరుపేదలకు, అర్హులకు మాత్రమే గృహాలను కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకం పారదర్శకంగా, నిరుపేదలకు న్యాయం చేసేలా అమలు కావాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని చెప్పారు. కమిటీలు తయారు చేసిన అర్హుల జాబితాను తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్‌లతో కూడిన మండల స్థాయి బృందం క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేసి, ధృవీకరించాలని స్పష్టం చేశారు.ఒకవేళ అనర్హులకు ఇళ్లు కేటాయించబడినట్లు తేలితే... వెంటనే ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి, ఆ స్థానంలో అర్హులైన వారికి గృహం మంజూరు చేయాలని ఆదేశించారు. పథకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని చెప్పారు. ఈ పథకం అమలులో దందాలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అనర్హులు ఇండ్లు నిర్మించుకున్నట్లు తేలితే చట్టపరమైన చర్యలతో పాటు, వారు పొందిన నిధులను వసూలు చేయాలని చెప్పారు.లబ్ధిదారుల సౌకర్యం కోసం అదనపు సదుపాయాలను కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గృహ నిర్మాణంలో లబ్ధిదారులు తమ అవసరాలకు అనుగుణంగా 50 శాతం అదనపు స్థలాన్ని నిర్మించుకునే అవకాశం కల్పించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపే లక్ష్యంతో రూపొందింది కాబట్టి ఈ పథకం అమలులో పారదర్శకత, నిజాయితీ ప్రధానంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అర్హులైన వారికి మాత్రమే ఈ గృహాలు దక్కేలా చూడాలని స్పష్టం చేశారు.

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్

మొదటిపేజీ తరువాయి
దీంతో వారిద్దరూ మెజారిటీ వాటాదారులు. అయితే అసోసియేటెడ్ జర్నల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన రూ.2,000 కోట్ల విలువైన ఆస్తులను మోసపూరితంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రముఖ రాజకీయ నాయకులు, యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2014లో ఢిల్లీ కోర్టులో బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా 2021లో ఈడీ విచారణ ప్రారంభమైంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఏజేఎల్ ఆస్తులను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రూ.50 లక్షల నామమాత్రపు మొత్తానికి మోసపూరితంగా స్వాధీనం చేసుకున్నారని ఫిర్యాదులో ఆరోపించారు.చట్టపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ ఢిల్లీ హైకోర్టు, సుప్రీం కోర్టు ఇందుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగించడానికి అనుమతించాయి. ఈడీ అనేక ప్రదేశాలలో సోదాలు నిర్వహించి... అనేక పత్రాలను స్వాధీనం చేసుకుంది. అయితే 2002 మనీలాండరింగ్ నిరోధక చట్టం, సెక్షన్ 8, అలాగే 2013 మనీలాండరింగ్ నిరోధక (అటాచ్డ్ లేదా ఫ్రీజ్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం) నిబంధనలలోని సంబంధిత నిబంధనల ప్రకారం ఏజేఎల్ మనీలాండరింగ్ కేసుపై దర్యాప్తులో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్పష్టం చేసింది.

## పలాసలో అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు



ప్రజాభూమి పలాస: పలాస మండల కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టామని ఫైర్ ఆఫీసర్ బి సోమేశ్వర రావు తెలిపారు మంగళవారం అగ్ని ప్రమాదాలకు గల కారణాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు అనంతరం వివిధ రకాల పైపులతో చేసిన విన్యాసాలు స్థానికులను ఆకట్టుకున్నాయి ఈనెల 21 వరకు వారోత్సవాల కొనసాగుతాయని పేర్కొన్నారు.

# మత్స్యకారులకు రూ. 20 వేల సాయం

మొదటిపేజీ తరువాయి
ఏప్రిల్ 26న సీఎం చంద్రబాబు నాయుడు ఒక మత్స్యకార గ్రామాన్ని సందర్శించి... వేటనిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు అందించే ప్రక్రియను ప్రారంభించనున్నారు'' అని నిమ్మల రామానాయుడు తెలిపారు.ఇక, గత ప్రభుత్వ హయాంలో వేటనిషేధ సమయంలో రూ.10 వేల చొప్పున మత్స్యకార భరోసా అందించేవారు. 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ సాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఏపీలో తూర్పు తీరంలో సోమవారం అర్ధరాత్రి నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం అమల్లోకి వచ్చింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లతో వేటను పూర్తిగా నిషేధించారు. జూన్ 15వ తేదీ వరకు రెండు నెలల పాటు ఇది అమల్లో ఉంటుంది.ఎందుకంటే ఈ రెండు నెలల కాలం.. మత్స్య సంపద పునరోత్పత్తి జరిగే సమయం. మత్స్య సంపంద వృద్ధికి తీవ్ర విఘాతం కలుగకుండా ప్రతి ఏడాది ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నారు.జీవనోపాధి కోసం సముద్రంలో చేపల వేట సాగించే మత్స్యకార కుటుంబాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. అందుకే మత్స్యకారులు జీవన అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఈ రెండు నెలలకు రూ.10 వేలు అందిస్తూ వచ్చింది. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు రూ.20 వేలను ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఏప్రిల్ 26న చంద్రబాబు చేతుల మీదుగా మత్స్యకారుల కుటుంబాలకు సాయం అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది.

ఇ-క్యాబినెట్ సమావేశం లో పలు అంశాలు

1.సాంఘిక సంక్షేమం:

సమాజంలో వివిధ ఉప కులాల మధ్య ఏకీకృత మరియు సమానమైన పురోగతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల మధ్య ఉప-వర్గీకరణను అమలు చేయటానికి సాంఘిక సంక్షేమ శాఖ చేసిన ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు రాష్ట్ర మండలి ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించింది. సమాజంలో అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాల ఏకీకృత మరియు సమాన ప్రగతిని నిర్ధారించడమే ఈఆర్డినెన్స్ ముఖ్య ఉద్దేశ్యం.రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను జనాభా,వెనుకబాటుతనం మరియు సామాజిక సమైక్యతల ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది.

ఈ మూడు కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం క్రింది విధంగా నిర్ణయించబడింది:

గ్రూప్-I (12 కులాలు): 1% రిజర్వేషన్• బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ్, ఘాసి, గొడగలి, మెహతర్, పాకి, పామిడి, రెల్లి, సాప్రు

గ్రూప్-II (18 కులాలు): 6.5% రిజర్వేషన్

• అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ధోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు

గ్రూప్-III (29 కులాలు): 7.5% రిజర్వేషన్• ఆది ద్రావిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హోలేయ, హోలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, ముండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమఈ ఉపవర్గీకరణ కోసం 200 పాయింట్ల రోస్టర్ వ్యవస్థను అనుసరించడం జరుగుతుంది.ఇది రెండు సైకిల్స్ లో(ఒక్కొక్కటి 1-100 వరకు) పనిచేస్తుంది.ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాలకు విద్య మరియు ఉద్యోగ అవకాశాల్లో సమాన మరియు న్యాయమైన ప్రవేశం లభిస్తుందని దీని ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించి సామూహిక అభివృద్ధిని నిర్ధారించగలమని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ ఆర్డినెన్స్ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అమల్లోకి వస్తుంది.

2. పరిశ్రమలు & వాణిజ్యం:

వివిధ పరిశ్రమలు మరియు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల పెట్టుబడి ప్రతిపాదనలకు అనుగుణంగా 10.04.2025న జరిగిన SIPB సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం కోసం ప్రతిపాదన, వాటికి అవసరమైన భూముల కేటాయింపు, సక్రమంగా ఆమోదించడం,మౌలిక వసతులను కల్పించడం మరియు సంబంధిత విధి విధానాల ప్రకారం ప్రోత్సాహకాల ప్రత్యేక ప్యాకేజీని విస్తరించడం వంటి అంశాలపై పరిశ్రమలు, వాణిజ్య శాఖ చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదించింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (SIPB) జులై 2024 నుండి ఐదుసార్లు సమావేశమై రాష్ట్రంలో వ్యాపారనుగుణ వాతావరణ వేగాన్ని పెంచడానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తోంది.ఇప్పటివరకు, SIPB ద్వారా 4.23 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన లక్ష్యంతో రూ. 4.62 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆమోదించింది.

3.పరిశ్రమలు & వాణిజ్యం (గనులు):

ఒప్పందం సమయంలో పనిచేయని కాలానికి పరిహారం చెల్లించడానికి ఎటువంటి అదనపు చెల్లింపు అవసరం లేకుండా ఏడు పూర్వ జిల్లాల (శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, గుంటూరు,చిత్తూరు, కడప, అనంతపురం)సీనరేజ్ ఫీజు వసూలు కాంట్రాక్టుల కాంట్రాక్ట్ వ్యవధిని పొడిగించడానికి ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ చిన్న ఖనిజాల విధానం 2025 ను మంత్రివర్గ సమావేశంలో ఆమోదించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రంలో ఖనిజ ఉత్పత్తులు పెరగడం,పెట్టుబడి దారులను ఆకర్షించడం, కార్యకలాపాలను పెంచడం,సుస్థిర గణన పద్ధతులను ప్రోత్సహించడం, అనుసరణను సరళీకరించడం,పాత సమస్యలను పరిష్కరించడం, పారదర్శక సాంకేతిక నియంత్రణను అమలు చేయడం మరియు రాష్ట్ర ఖజానాకు నిశ్చితమైన ఖనిజ ఆదాయాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

4. పరిశ్రమలు & వాణిజ్యం:

GO Ms No.49, 50 & 51ల ద్వారా పరిశ్రమలు,వాణిజ్య శాఖ 09.04.2025 లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ధృవీకరించుటకు ఆమోదం కోసం ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం వల్ల పరిశ్రమలు మరియు వాణిజ్యం (ఎం-III) శాఖ APMDC యొక్క ఆర్థిక బలం మరియు క్రెడిట్ ను మెరుగుపర్చుతుంది.అలాగే రూ.9,000 కోట్ల బాండ్లను జారీ చేయడానికి అనుమతించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది.

ఈ ప్రతిపాదన ప్రకారం APMDC ను "పబ్లిక్" కంపెనీగా మార్చడం,ప్రస్తుత వాటాదారులకు అదనంగా నలుగురు అధికారులను వాటాదారులుగా నియమించడం మరియు కంపెనీ యొక్క మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లో అవసరమైన మార్పులు చేయడం వంటి చర్యలు చేపట్టబడతాయి.ఈ చర్యల వలన APMDC ఆర్థిక స్థితి బలోపేతమై, మెరుగైన సేవలు అందించగలదు.

5.ఐటిఇ అండ్ సి

విశాఖపట్నంలోని ఐటి హిల్ నం.3లో రూ.1,370 కోట్ల పెట్టుబడితో ఐటి క్యాంపస్ ఏర్పాటు కోసం మరియు 12,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్‌కి మొత్తం 21.16 ఎకరాల భూమి కేటాయింపునకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.అదే విధంగా విజయనగరంలో మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ద్వారా సమగ్ర ఉక్కు ప్లాంట్ విస్తరణ మరియు శ్రీసిటీ తిరుపతిలో ప్రొటేరియల్ లిమిటెడ్ ద్వారా అమోర్ఫస్ మెటల్ తయారీ సదు పాయం ఏర్పాటు,విశాఖపట్నంలో అర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డేటా సెంటర్ మరియు ఐటి కార్యాలయ స్థలం మరియు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ద్వారా కొత్త ఐటి క్యాంపస్ కోసం చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గ ఆమోదం లభించింది

6.ఐటిఇ అండ్ సి.

విశాఖపట్నంలోని హిల్ నం.3 (SEZ)లోని IT పార్క్‌లో 3.5 ఎకరాల భూమిని M/s URSA క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రస్తుతం అమలులో ఉన్న నియమాల ప్రకారం కేటాయింపు కోసం ప్రతిపాదన మరియు IP కాపులుప్పాడలో 56.36 ఎకరాల భూమిని M/s URSA క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ప్రస్తుతం అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం కేటాయించెందుకు చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

7. పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ :

సీఆర్డీఏ పరిధికి సంబంధించిన రెండు (2) పనులకు L1 బిడ్లను ఆమోదించడానికి APCRDA కమిషనర్‌కు అధికారం ఇచ్చే ప్రతిపాదన,అంటే (a) శాసనసభ భవనం (రూ.617.33 కోట్లు); మరియు (b) హైకోర్టు భవనం (రూ.786.05 కోట్లు),ఈ పనులను L1 బిడ్డర్లకు అప్పగించడానికి LOA జారీ చేయడం మరియు APCRDA అథారిటీ వారి తీర్మానం నెం.527/2025 & 528/2025 ద్వారా ఆమోదించిన నిర్ణయాలను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

8. పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ:

రాష్ట్రంలో డేటా-ఆధారిత ప్రణాళిక & సామర్థ్య నిర్మాణం ద్వారా వాతావరణ గవర్నెన్స్ మెకానిజమ్‌లను బలోపేతం చేయడానికి మరియు వాతావరణ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడానికి సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్,ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ (CITIIS) 2.0 కార్యక్రమం కింద నగరాల కోసం రాష్ట్ర వాతావరణ కేంద్రం (S-C3) ఏర్పాటుకు ఆమోదం కోసం ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

9.ఇంధన శాఖ.

APCPDCL పరిధిలోని మూడు పాత జిల్లాల్లో మిగిలిన 199 కు సంబంధించిన 11 కేవీ మిశ్రమ వ్యవసాయ ఫీడర్ల విభజన పనులను చేపట్టడానికి మంజూరు చేసిన సవివర ప్రాజెక్ట్ నివేదికలు (DPRs) ను ఆమోదించడానికి మరియు ఆర్డీఎస్ఎస్ కింద పనులు చేపట్టడానికి చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. M/s ఒరిస్సా పవర్ కన్సార్టియం లిమిటెడ్‌కి రెండు ప్రాజెక్టులు అనగా బలిమేల (చిత్రకొండ) ఆనకట్ట పవర్ హౌస్ (2x30 MW) మరియు జాలాపుట్ డ్యామ్ పవర్ హౌస్ (3x6MW) కేటాయింపునకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

11.ఇంధన శాఖ.

AP ఏకీకృత స్వచ్ఛ ఇంధన విధానం 2024 కింద కర్నూలు జిల్లాలోని అస్పారిలో 88 MW పవన విద్యుత్ ప్రాజెక్టును స్థాపించడానికి M/s. JSW నియో ఎనర్జీ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది.

12. ఇంధన శాఖ.

అనంతపురము జిల్లాలోని గుత్తి మరియు పామిడి మండలాల్లోని గ్రామాల్లో 540 MW AC/753.30 MWp DC సౌర విద్యుత్ ప్రాజెక్టులను స్థాపించడానికి M/s.రిన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

13. ఇంధన శాఖ.

శ్రీ సత్య సాయి జిల్లాలోని మడకశిర మండలంలోని హరేసముద్రం, బుల్లసముద్రం,ఉప్పర్లపల్లి,ఎర్రబొమ్మనహల్లి,కల్లుమర్రి మరియు మనూరు మరియు సమీప గ్రామాలలో 2000 MW AC/2500 MWp DC సౌర విద్యుత్ ప్రాజెక్టును BESS తో పాటు స్థాపించడానికి M/s. చింత గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

14.ఇంధన శాఖ.

AP ఏకీకృత స్వచ్ఛ ఇంధన విధానం 2024 కింద తిరుపతి జిల్లాలోని చిల్లకూరు మండలంలోని తమ్మినపట్నం,తూర్పు కనుపూరు మరియు వెల్లపాలెం గ్రామాలలో మరియు కోట మండలంలోని కర్లపూడి మరియు సిద్ధవరం గ్రామాలలో 700 MW AC/ 875 MWp DC సౌర విద్యుత్ ప్రాజెక్టును BESS తో పాటు స్థాపించడానికి M/s.చింత గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

15. రెవెన్యూ:

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలంలోని నడింపాలెం గ్రామంలో గల సర్వే నంబర్ 110-02 లోని 6.35ఎకరాల భూమిని ఉచితంగా(లేదా) నామమాత్రపు లీజు ప్రాతిపదికన ప్రజా ప్రయోజనాల కోసం ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ESIC) కి 100 పడకల ESIC ఆసుపత్రి మరియు సిబ్బంది నివాసాల నిర్మాణం కోసం కేటాయించెందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

16. రెవెన్యూ:

ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలంలోని I.S. రాఘవపురం శివారు I.S. జగన్నాథపురంలో గల సర్వే నంబరు 425/193 లో 30.00 ఎకరాల ప్రభుత్వ భూమిని 'శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం' అభివృద్ధి కోసం దేవాదాయ శాఖకు ఉచితంగా కేటాయించడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈకేటాయింపు BSO-24 మరియు G.O.Ms.No.571, రెవెన్యూ (అసెన్-I) డిపార్ట్మెంట్, తేదీ 14.09.2012 ప్రకారం సాధారణ నిబంధనలకు లోబడి, స్థానిక అధికారుల నుండి DPR/NOC కు లోబడి ఉంటుంది.

అక్టోబర్,



ప్రజాభూమి



# ధర్మతాళ్ళగూడెంలో ప్రత్యేక ఆధార్ సెంటర్

ప్రజభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని వడ్డీగూడెం పంచాయతీ పరిధిలోని ధర్మతాళ్ళగూడెంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని వడ్డీగూడెం సర్పంచ్ సోడే నర్సమ్మ మంగళవారం ప్రారంభించారు. ప్రాజెక్టు అధికారి ఐ టి.డి.ఏ. చింతూరు వారి ఆదేశానుసారం. వి.ఆర్.పురం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఆర్. ప్రసాద్ ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గ్రామ స్థాయిలో ధర్మ తాళ గూడెం. రామవరం పెద్ద మట్టపల్లి, రేఖపల్లి గ్రామలలో ఆధార్ శిబిరాలు నిర్వహణ చేయడానికి గ్రామ సచివాలయ సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు. గ్రామ స్థాయిలో 100 % ఆధార్ నమోదు కు మార్గదర్శకాలు జారీ చేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది ఆధార్ శిబిరం నిర్వహణలో సమన్వయం చేయాలి మరియు ప్రజలకు సమాచారాన్ని చెరవేయాలి. తేది, సమయం, స్థలాన్ని ప్రజలకు తెలియజేయాలని, అంగన్వాడీ టీచరు ఆశ వర్కరు,ఏ ఎన్. ఎమ్, వెలుగు మెంబరు, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్, మహిళా పోలీసు సిబ్బంది వారు ప్రజలను తీస్కొని రావటానికి భాధ్యత తీస్కోవాలని, ప్రాధాన్యత, కొత్త ఆధార్ నమోదుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇతర సేవలు (మొబైలు నంబరు అప్డేట్ తప్పనిసరి బయోమెట్రిక్ అప్ డేషన్, ఇతర బయోమెట్రిక్ నవీకరణ) కూడా సమర్ధవంతంగా అందించాలి. వీటిలో 50 రూపాయల నుండి 150 రూపాయల వరకు చెల్లించాల్సి ఉంటుందని, అందరు తమ తమ బాధ్యతలను విధిగా నిర్వర్తించాలి. శిబిర నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన పరిపాలన చర్యలు వుంటాయని ఏంపిడి.ఓ హెచ్చరించారు. అన్ని గ్రామ సచివాలయ బృందాలు ఈ మార్గ దర్శకాలను ఖచ్చితంగ అమలు చేసి ఆధార్ శిభిరాలను నిర్వహించాలని అయన ఆదేశాలు జారీ చేశారు.

# వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




మండల పరిధి ధర్మతాళ్ల గూడెం గ్రామం వద్ద స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్, శిక్షణ ఎస్ఐ సోనియా ఆద్వర్యంలో మంగళవారం వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని యువత, ప్రజలు గంజాయి జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి సమూలంగా నిర్మూలనకు ప్రత్యేక నిఘా పెట్టామనీ, అందుకే వాహనాల తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, ఎవరు అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఆయన కోరారు.

# అధ్యాపకుల సంఘం ఉపాధ్యక్షురాలుగా గీత

## -సన్మానించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లా ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం ఉపాధ్యక్షురాలుగా స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకురాలిగా గీత ఎన్నికయ్యారు. ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు సమావేశమై జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో వృక్షశాస్త్ర అధ్యాపకురాలు గీత అసోసియేషన్ ఉపాధ్యక్షురాలుగా ఎంపికయ్యారు. దీంతో మంగళవారం కళాశాలలో ప్రిన్సిపల్ అనూరాధ ఆధ్వర్యంలో అధ్యాపకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ, జూనియర్ అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అధ్యాపకులు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# హెూటల్ తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు:15 గ్యాస్ సిలిండర్లు జప్తు

ప్రజాభూమి, పులివెందుల




కడప రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ జి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పులివెందుల పట్టణము సుజాత సినిమా హాల్ సమీపంలో ఉన్నసతీష్ కుమార్ అనే వ్యక్తిచే నిర్వహించబడు చున్న అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్ లో(07 గ్యాస్ సిలిండర్లు) పులివెందుల పట్టణము నందు డి.వెంకట రామిరెడ్డి అనే వ్యక్తిచే నిర్వహించబడు చున్న గిరి రెస్టారెంట్ (08 గ్యాస్ సిలిండర్లు) లలో గృహ అవసరాల నిమిత్తం వాడు గ్యాస్ సిలిండ ర్లను అక్రమముగా వినియోగిస్తుండగా కడప విజిలెన్స్ అధికారులు సివిల్ సప్లై అధికారులతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో అక్రమముగా వినియోగిస్తున్న వివిధ ఏజెన్సీలకు చెందిన సుమారు 15 గ్యాస్ సిలిండర్లను పంచనా మా ద్వారా జప్తు చేసి, వాటిని తదుపరి ఉత్తర్వు లు వచ్చేంతవరకు తగు సంరక్షణలో ఉంచుకోవల సినదిగా కోరుతూ సి ఎస్ డి టి అప్పగించారు. ఈ పంచనామా ఆధారముగా 48 గంటల లోపల జాయింట్ కలెక్టర్, కడప వారి కోర్టు నందు కేసు ఫైల్ చేయవలసినదిగా తనిఖీ అధికారులలో ఒకరైన సి ఎస్ డి టిపులివెందుల కు తెలిపారు. పైన తెల్పిన సతీష్ కుమార్ ,వెంకట రామిరెడ్డి అనే వ్యక్తుల మీద నిత్యావసర సరుకుల చట్టం,1955 మేరకు 6(A)కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు నాయకుల నారాయనప్ప - ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శివన్న- ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బాబు మోజెస్ తెలిపారు.

# 17న కాకినాడ అర్బన్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మెగా వార్షికోత్సవం

ప్రజాభూమి, కాకినాడ



ఈనెల 17వ తేదీన కాకినాడ అర్బన్ మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో (ఆనంద భారతి హైస్కూల్) మెగా వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ అర్బన్ మండలం ఎంఈఓ-1 కేవీపీ సత్యనారాయణ, ఎం ఈ ఓ-2 సిహెచ్ రవి తెలిపారు. మెగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసిన కమిటీల సభ్యులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఆకాంక్షలకు అనుగుణంగా కాకినాడ అర్బన్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అదే సమయంలో కాకినాడ అర్బన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఆనందభారతి ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మండల విద్యాశాఖ ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. మెగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేసి సమీక్ష చేయడం జరిగిందన్నారు.

# సర్వేల పేరుతో నిర్వాసితులను మోసం చేయడం దారుణం

ప్రజాభూమి,వి.ఆర్.పురం.




ఎటువంటి ప్రభుత్వ జీవో లేకుండా సర్వేల పేరుతో నిర్వాసితులను మోసం చేయడం దారుణమని, నిజంగా జి. ఓ ఉంటే బయటపెట్టాలని, సి పి ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం.రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దమట్టపల్లిలో కారం సుందరయ్య అధ్యక్షతన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఫేస్ వన్ బి ముంపు గ్రామాలుగా సర్వేలు చేస్తున్నటువంటి విఆర్ పురం, వడ్డిగూడెం రాజుపేట , తోటపల్లి, చింతరెగుపల్లి, కన్నాయిగూడెం ,వెంకన్నగూడెం, రామవరం , సోములగూడెం, లక్ష్మీనగరం, చొప్పల్లి, గ్రామాలను 41.15 కాంటూర్ గ్రామాలుగా గుర్తించి తక్షణమే ఆర్అండ్ఆర్, పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వేల పేరుతో రెండు మూడు సంవత్సరాల క్రితం కటాఫ్ డేట్ ప్రకారం సర్వేలు చేయడం వలన నేటికీ 18 సంవత్సరాలు నిండినటువంటి యువతి యువకులు నష్టపోతున్నారని వారికి ప్రభుత్వం ఏ విధంగా నష్టపరిహారం ఇచ్చి న్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నష్టపరిహారం పొందినటువంటి నిర్వాసితులను పునరావాసం పేరుతో కాలనీలకు పంపే ప్రయత్నం చేస్తున్నారని, కానీ వారికి కేటాయించినటు వంటి కాలనీలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఇప్పటికిప్పుడు గ్రామాన్ని ఖాళీ చేసి వెళ్లిన బాధితులు సౌకర్యాలు లేనటువంటి కాలనీలో ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు న్యాయం జరగలేదని రానున్న రోజుల్లో నేను వస్తే న్యాయమైన నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటానని 2022 గోదావరి వరదల్లో మునిగినటువంటి విఆర్ పురం మండలానికి విచ్చేసినటువంటి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటిచ్చారని, కానీ నేటి వరకు అమలులో ఆచరణలో పెట్టకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముంపు ప్రయారిటీ గ్రామాలను తక్షణమే 41.15 కాంటూరులో కలుపుతున్నట్లు జీవో విడుదల చేయాలని ముంపు బాధితుల ఆకాంక్షల మేరకు వారు కోరిన చోట ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని, ఆర్%ఱ% ఆర్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. త్వరలో ముంపు జాబితాలో చేర్చుకున్నట్లు ప్రభుత్వ జీవో ప్రకటించకపోతే వి ఆర్ పురం మండల వ్యాప్తంగా నిర్వాసితులను కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, స్థానిక ఎంపీపీ కారం లక్ష్మి, స్థానిక సర్పంచులు వెట్టి.లక్ష్మి, సవలం మారయ్య, పూనెం.సరోజిని, కారం. బుచ్చమ్మ, ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, మండల కమిటీ సభ్యులు ఫంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, గుండుపూడి లక్ష్మణరావు, సిరపు తాతబాబు, వడ్లాది రమేష్, కదల కొండయ్య రెడ్డి, తుర్రం బాబురావు, కారం సత్తిబాబు, కమ్మసిచ్చు సత్యనారాయణ, మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు శాఖా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెలోషిప్ కి యన్.యస్.పి.ఆర్ కళాశాల విద్యార్థిని-అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజాభూమి,హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని యన్. యస్. పి. ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఫెలోషిప్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి తెలిపారు. మంగళవారం ఆ విద్యార్థి అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కళాశాలలో బిఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న జయశ్రీ సమ్మర్ రీసెర్చ్ ఫెలోషిప్ కి ఎంపికైనట్లు తెలిపారు. రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధనకు సమ్మర్ రీసెర్చ్ ఫెలోషిప్ పేరుతో బెంగళూరులోని ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ పరిశోధన కోసం నిర్వహించిన ఎంపిక పోటీలలో మెరిట్ ప్రాతిపదికన తమ కళాశాల విద్యార్థి ఎంపికవడం కళాశాలకే గర్వకారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థిని ఎంపికకు తోడ్పాటునందించిన కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశు లును ప్రిన్సిపాల్ అభినందించారు. ఎంపికైన విద్యార్థి మూడు నెలల పాటు పశ్చిమ బెంగాల్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయో మెడికల్ జినోమిక్స్ లో సీనియర్ పరిశోధకులు డాక్టర్ అరవింద్ కోర్వార్ పర్యవేక్షణలో పరిశోధన చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏ సి కోఆర్డినేటర్ డా. శ్రీ లక్ష్మి, అధ్యాపకులు డా. ప్రకాష్ రావ్, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు పాల్గొని విజేతను అభినందించారు.

**నాయకత్వ లక్షణాల శిక్షణకు ప్రిన్సిపాల్**

అధ్యాపకులలో బోధనా నైపుణ్యాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ తద్వారా విద్యార్థి యువతకు అందించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ మాలవ్య మిషన్ ద్వారా రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ లలో మొదటి విడతలో భాగంగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రూర్కి లో వున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో వారం రోజులు జరిగే ప్రత్యేక శిక్షణకు కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. ప్రగతి ఎంపికపట్ల కళాశాల సిబ్బంది, కళాశాల అభివృద్ధి, ప్రణాళిక మండలి సభ్యులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# అడ్డకొండ భూమిని నిరుపేదలకు కేటాయించాలి

## అగ్రవర్ణ భూస్వాములైన ఏలేటి కుటుంబాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

## ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట మండలం మల్లిసాల,గండేపల్లి మండలం కే గోపాలపురం గ్రామాల పరిధిలో గల సర్వేనెంబర్ 353 లో 508 ఎకరాల ప్రభుత్వ పోరంబోకైన అడ్డకొండ భూమిని గత రెండున్నర దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న దళిత గిరిజన నిరుపేదలకు పట్టాల మంజూరు చేయాలని, అగ్రవర్ణ భూస్వాములైన సామర్లకోటకు చెందిన ఏలేటి కుటుంబాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మార్వో, ఎస్సై గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లిఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమేష్సామర్లకోటకు చెందిన అగ్రవర్ణ భూస్వాములైన ఏలేటి కుటుంబీకులు అక్రమంగా అనుభవిస్తున్న అడ్డకొండ భూమిపై1984 నుండి రెండు గ్రామాల ప్రజలు రాజీలేని పోరాటం కొనసాగిస్తుండగా 2002 లో అప్పటి జాయింట్ కలెక్టర్ ద్వివేది ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేసి అడ్డకొండ భూమిపై విచారణ చేసి ఈ భూమి ప్రభుత్వ పోరంబోకు అని ప్రకటించిన కూడ, అగ్రవర్ణ భూస్వాములైన ఏలేటి కుటుంబీకులు తమ ఆర్థిక సామాజిక రాజకీయ పలుకుబడితో,అధికారుల అండదండలతో అక్రమంగా అనుభవిస్తుంటే, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దళిత, గిరిజనులు అడ్డుకొని రెండున్నర దశాబ్దాలుగా తుప్పలు డొంకలు తొలగించి మామిడి తోటను సాగులోకి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. కాని ఏలేటి భూస్వాములు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయ అండదండలతో కోర్టు నుండి స్టే ఆర్డర్లు ఉన్నాయని అనేక కుట్ర కేసులు బనాయిస్తూ అనేకమార్లు దళిత గిరిజనులపై దాడులు కూడా చేసిన పరిస్థితి మనకు తెలిసిందే అని గుర్తు చేశారు. అయినా రెండు గ్రామాల ప్రజలు వెనకడుగు వేయకుండా, రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నయన్నారు. కాగా ఈ సంవత్సరం మామిడి,జీడి మామిడి తోటలను దళారులకు అమ్మేసి పలసయాన్ని గుట్టు చప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకునే ప్రయత్నం చేయగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రెండు గ్రామల దళిత గిరిజనులు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఎమ్మార్వో, ఎస్సై దృష్టికి తీసుకెల్లామని తెలిపారు. ఈ విషయంపై పై అధికారులు తక్షణం స్పందించి నిరుపేదలైన దళిత గిరిజనులకు హక్కు కల్పించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత గిరిజనులు సాగులోకి తీసుకొచ్చిన పలసాయాన్ని దోసుకెళ్లే ప్రయత్నానికి పూనుకున్న ఏలేటి కుటుంబాలపై ఎస్సీ -ఎస్టీ అట్రాసిటీ కేసు తక్షణం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె రామలింగేశ్వరరావు, సురేష్ డాన్ శీను జాను పిడిఎస్యు విద్య మన రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అప్కాస్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

## -ఇంజనీరింగ్ కార్మికులకు జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలివ్వాలి

## -ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జగదీష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులందరికీ రూ.21వేలు వేతనాలు చెల్లించాలని సీఐటీయు నాయకులు డిమాండ్ చేశారు. అప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మంగళవారం హిందూపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్నిమున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జగదీష్ లు మాట్లాడుతూ, పురపాలక సంఘంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్, కార్యాలయ సిబ్బంది, పంప్ హౌస్ వర్కర్స్, వాల్ ఆపరేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్ లు అప్కాస్ లో పనిచేయడం జరుగుతోందన్నారు. ఇటీవల ఈ విధానాన్ని మంత్రివర్గం రద్దు చేయాలని నిర్ణయం చేయడం జరిగిందని, దీనిపైన అనేక అనుమానాలు ఉన్నాయని, ఆప్కాస్ రద్దు చేస్తే ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఆయా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబం ఆదుకునేందుకు ఎక్స్ గ్రేషియా రూ.7 లక్షలు ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని, దహన సంస్కారాలకు రూ. 20వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిస్క్ అలవెన్స్, టి. ఏ, డి. ఏ లు చెల్లించాలని, రిటైర్మెంట్ బె నిఫిట్స్ (10 సంవత్సరాలకు రూ.75,000) ఇవ్వాలని కోరారు. అదే విధంగా స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, కార్మికులకు అవసరమైన పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ కమిటీ అధ్యక్షులు కే.మల్లికార్జునతో పాటు నాయకులు అసద్, రామచంద్ర, నారాయణ, బాలాజీ, చంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, కవితమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# తిరుపతిలోని అమరా ఆసుపత్రిలోవిజయవంతమైన లాపరోస్కోపిక్ విప్పిల్స్ శస్త్రచికిత్స..!

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)




60 ఏళ్ల రోగి అయిన ముని కృష్ణయ్య గత రెండు నెలలుగా నిరంతర కడుపు నొప్పి మరియు కామెర్లతో బాధపడుతున్నారు. తిరుపతి అమరా ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ(ఎస్ జి ఈ) విభాగంలో ఆయన వైద్య సహాయం తీసుకున్నారు. డాక్టర్ మునికృష్ణ పరీక్ష చేసిన తర్వాత, ఆయనకు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ చేసారు.రోగి తరువాత లాపరోస్కోపిక్ ప్యాంక్రియాటోడ్యూడెనెక్టమీ (విప్పిల్స్ ప్రక్రియ) చేయించుకున్నాడు - ఇది జీర్ణశయాంతర (జి యల్) ఆంకాలజీలో అత్యంత సంక్లిష్టమైన మరియు అధునాతన శస్త్రచికిత్సా విదానం.ఈ శస్త్రచికిత్సను డాక్టర్ మునికృష్ణ మరియు అతని బృందంనైపుణ్యంగా నిర్వహించారు, ఇందులో డాక్టర్ రాకేష్ అనస్థీటిస్ట్గా పాల్గొన్నారు. ఈ ప్రక్రియ విజయవంతమైంది మరియు రోగి స్థిరమైన స్థితిలో, సమస్యలు లేకుండా డిశ్చార్జ్ చేయబడ్డాడు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ గౌరినేని ఛైర్మన్ %ఱ% హెచ్ఓడి-ఆర్థోపెడిక్స్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని మాట్లాడుతూ అమరా ఆసుపత్రి అధునాతన జి యల్ క్యాన్సర్ చికిత్సలో పెరుగుతున్న సామర్థ్యాలను హైలైట్ చేస్తుంది. గతంలో చుట్టుపక్కల జిల్లాల్లో అందుబాటులో లేని లాపరోస్కోపిక్ విప్పిల్స్ శస్త్రచికిత్స ఇప్పుడు తిరుపతిలో అద్భుతమైన ఫలితాలతోనిర్వహించబడుతోంది. ఈ ప్రాంతంలోని రోగులకు ఇటువంటి అత్యాధునిక శస్త్రచికిత్స సేవలను ఇంటికి దగ్గరగా తీసుకురావడం పట్ల ఆసుపత్రి గర్వంగా ఉంది.మరిన్నివివరాలకోసం,తిరుపతి అమరా హాస్పటల్ నందు సంప్రదించండి.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు కొత్త బోరు

ప్రజాభూమి, కామవరపుకోట




వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం కొత్త బోరు ఏర్పాటు చేస్తున్నట్లు కామవరపుకోట మేజర్ పంచాయతీ సర్పంచ్ కర్రీ పోతి అనూష భాగ్యరాజ్ చెప్పారు. పంచాయతీ, మండల పరిషత్ నిధులతో కోటలో కొత్త బోరుకామవరపుకోట మండల కేంద్రమైన కామవరపుకోట పంచాయతీ పరిధిలో పాతూరు గుడ్ల గురవమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో మంచినీటి కోసం కొత్త బోరు వేశారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ బోరుకు కాస్త సమీపంలోనే ఈ కొత్తు బోరు వేశారు. పంచాయతీ నిధులు రు. 2.10 లక్షలు, మండల పరిషత్ నిధులు రు. 4 లక్షలు.. మొత్తం రు 6.10 లక్షలతో ఈ బోరు పూర్తి చేసి పాతూరు, కామవరపుకోట టౌన్ ప్రాంతాలకు తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. మంగళవారం ఉదయం ఈ బోరు శంకుస్థాపన కార్యక్రమానికి సర్పంచ్ అనూష భాగ్యరాజ్‌తో పాటు జడ్పీటీసీ కడిమి రమేష్, వార్డు మెంబర్లు ఘంటా భాస్కరరావు, యర్రా ఆదినారాయణ, కంచర్ల రాంబాబు, వైసీపీ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు సాయిన కనకరాజుతో పాటు తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, ఆరుమళ్ల ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# గెడ్డం అక్క చెల్లెలు ను అభినందించిన శాసనసభ్యులు

## ఒక్కొక్కరికి పదివేల రూపాయలు వితరణ

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ మార్చి 2025 లో జరిగిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కళా శాలలో ప్రథమ స్థానాలు పొందిన గెడ్డం పూజకు, గెడ్డం తులసి లను స్థానిక పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు వారి క్యాంపు కార్యాలయంలో సత్కరించడం జరిగింది. ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కళాశాలలో ప్రథమ సంవత్సరం హెచ్ సి గ్రూపులో 500 గాను 449 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన గెడ్డం పూజను మరియు ద్వితీయ సంవత్సరం లో 1000 మార్కులకు 825 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలిచిన గెడ్డం తులసి లను అభినందిస్తూ ఇరువురికి విడివిడిగా 10,000/- రూపాయల చొప్పున నగదు బహుమతి ఇచ్చి సత్కరించడం చేశారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత చక్కగా చదివి తమ ప్రాంతానికి పేరు తీసుకురావాలని, ఉన్నత చదువులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ బొరగం సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు .

# బాసరకు ఊరెళ్ళారు అని ఆదును చూసి ఇంట్లో చోరీ

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పి అంకంపాలెంలో బాసరకు ఊరెళ్ళారని ఇంట్లో ఎవరు లేరని ఆధుని చూసి చోరీజికి ప్రయత్నం చేశారు. జీలుగుమిల్లి సిఐ ఎం వెంకటేశ్వరరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చోరీ జరిగిన ఇంటిని పరిశీలన చేశారు. జైవరపు గణేష్ కుటుంబ సభ్యులతో కలిసి బాసర దేవాలయానికి వెళ్లారని తెలిపారు. ఇదే ఆధునిక చూసిన దొంగలు చోరీకి పాల్పడ్డారు చెప్పారు. ఇంట్లోని నగదు, కొంత బంగారం కూడా పోయినట్లు ఫోను ద్వారా చెప్పినట్లు తెలిపారు. ఇంట్లోనే కొంత బంగారం డబ్బులు కూడా దొంగలు వదిలి వెళ్ళినట్లు తెలిసింది అని చెప్పారు. బాధిత కుటుంబీకులు అందుబాటులో లేకపోవడం చేత పూర్తి వివరాలను తెలియపరచలేదు. రహదారి పక్కనే దొంగతనం జరగడంతో ఈ ప్రాంతంలో చర్చినియమ్శైంది. ఇంట్లో జరిగిన సంఘటనను బాధితి కుటుంబానికి తెలిపేమని చెప్పారు. దొంగతనం జరిగిన సంఘటన స్థలానికి వేలిముద్ర నిపుణులను నన్ను రప్పించామని, పోలీసు జాగిలాని కూడా రప్పించినట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్ చేస్తున్నట్లు చెప్పారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మండలం లోని వంకవారిగూడెం గ్రామంలో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వితంతులకు వికలాంగులకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ,భోజనం ఏర్పాటు చేసినట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు తెలిపారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ అయినటువంటి చంద్రాల శ్రీరాములు సేవ దృక్పథం తో ఈ సేవ కార్యక్రమన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రవి చేతులమీదుగా గ్రామం లోని వృద్ధులకు,వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం భోజన సదుపాయం కల్పించమని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజ సేవ కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. గతంలో కూడ పోలవరం ప్రాజెక్టు ముంపు సమయంలో, పేద వాగు ప్రాజెక్టు కట్ట తెగిన సమయం లో నిర్వసితులను ఆదుకోవడం లో సిపిఎం ముందుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు సేవ దృక్పథంతో ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మండల కమిటీ సభ్యులు సిరిబత్తుల సీతారామయ్య,చిట్టి బొమ్మల కొండలరావు, కారం నాగదుర్గ, జిల్లా కమిటీ సభ్యులు గూడెల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల భూసేకరణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: అధికారులకు ఇంచార్జి కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి ఆదేశం

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణ, నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణ, భూసేకరణ అంశాలపై అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నుండి దేవరపల్లి 365 బిజి (గ్రీన్ ఫీల్డ్ హైవే) నకు సంబంధించి భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో కొందరు రైతులకు చెల్లించినవలసిన పరిహారాన్ని వెంటనే చెల్లించి భూములను స్వాధీనం చేసుకోవాలని, నిర్మాణంలో భాగంగా హెచ్ టి విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పామర్రు-దిగమర్రు 165 జాతీయ రహదారి నిర్మాణంలో కైకలూరు మండలం గోనేపాడు, తదితర గ్రామాలలో భూసేకరణ పనులను సంబంధిత రైతులతో మాట్లాడి పూర్తి చేయాలన్నారు. జీలుగుమిల్లి-పట్టిసీమ వరకు నిర్మించే 365 బిబి జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి అయ్యాయని, రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రహదారి భవనాల శాఖాధికారులను ధాత్రిరెడ్డి ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, రహదారులు, భవనాల శాఖ అధికారులు, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# జల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం.

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ద్వారా 60 మందికి మంజూరైన 58.47 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద 54 మందికి రూ. 48.47 లక్షలు, ఎల్ఓసి ద్వారా ఆరుగురికి రూ. 10 లక్షలు మంజూరు చేసిన చెక్కులను ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని ఎంపీ తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెరుగైన వైద్యం అందించడానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీ పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వ మంజు చేసిన చెక్కులను లబ్ధిదారులకు పారదర్శంగా అందిస్తున్నామని, ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత ఏలూరులో పార్లమెంట్ పరిధిలో తమ కార్యాలయం ద్వారా రూ. 2 కోట్ల వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి అవసరమైన లబ్ధిదారులు ఎవరైనా, ఎప్పుడైనా పార్టీలకతీతంగా తమ కార్యాలయానికి వచ్చి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు : ఏవో పవన్ కుమార్

ప్రజా భూమి, కామవరపుకోట



రైతులకు అందుబాటులో ధాన్యం కొరుగో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి పవన్ కుమార్ చెప్పారు. కామవరపుకోట మండలం, రావికంపాడు మరియు కామవరపుకోట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రం సంబంధించి గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలకు ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి మరియు మండల రెవిన్యూ అధికారి వారు హాజరయ్యారు. ఈ సమావేశం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ధాన్యం రైతుసేవా కేంద్రం ద్వారా ప్రభుత్వం కి అమ్మాలంటే ఖచ్చితంగా" ఈ "పంట లో పంట నమోదు అవ్వాలని తెలియచేసారు. మరియు ధాన్యం తీసుకునేపుడు ప్రభుత్వం వారు నిర్ధారించిన నాణ్యత ప్రమాణాలు గురించి రైతులకు క్షుణ్ణం గా వివరించడం జరిగింది. కనీస మద్ధతు ధర క్వింటా కి కామన్ రకం 2300/-, గ్రేడ్ -ఏ రకం 2320/- ప్రభుత్వం వారు ఇస్తున్నట్టు తెలిపారు.. మరియు రైతు ధాన్యం వేసి ఫటో జనరేట్ చేసిన 24 గంటల లో రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరుగుతుంది అని వివరించారు. మరియు మండల రెవిన్యూ అధికారి ఎలీషా మాట్లాడుతూ గోనె సంచుల కొరత ఎక్కడ లేకుండా చేసాం అని, రవాణా సదుపాయలు కూడా ఎలాంటి ఇబ్బంది లేదని రైతులకి తెలియచేసారు. ఈ గ్రామసభలో ఎంఏఓ, వీరో , వి ఏ ఏ లు, సొసైటీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# కోకో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**- కోకో రైతులతో ముఖాముఖి సమావేశమై సమస్యలు తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



పామాయిల్ రైతుల తరహాలోనే కోకో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం కోకో రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఇటీవల ఆగిరిపల్లి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించినందుకు ఎంపీ మహేష్ కుమార్ కు కోకో రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతుల మాట్లాడుతూ రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కొబ్బరి, ఆయిల్ పామ్ లో అంతర పంటగా కోకో సాగు చేస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో కోకో సాగు విస్తీర్ణం ఉందని, అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నామని ఎంపీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ. 1040/- వరకు ధర వచ్చిందని, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ. 700కు పైగా ధర ఉన్నా ప్రస్తుతం కోకో గింజలు కొనుగోలు కంపెనీలు ఆ ధర చెల్లించడం లేదని, పాత, కొత్త గింజల పేరుతో కోకో రైతులను కంపెనీలు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఇక్కడ కంపెనీలు సిండికేట్గా మారి కిలో కోకో గింజలకు రూ. 480 నుండి రూ. 550 వరకు ధర ఇస్తున్నాయని, అన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 వరకు కొనుగోలు చేస్తున్నారని, ఇంతకు ముందు లేనివిధంగా గ్రేడింగ్ విధానం తీసుకొచ్చి తమను ఇబ్బందులు పెడుతున్నారని రైతుల తమ సమస్యలను ఎంపీ మహేష్ కుమార్ కి వివరించారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కోకో రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కోకో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వారి సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందని, త్వరలోనే శుభవార్త వింటారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు భరోసా కల్పించారు.

# వాడపల్లి వెంకటేశ్వర స్వామిని, చింతలూరు నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నమాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఆత్రేయపురం




ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఇటీవల అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలమూరు మండలం చింతలూరు నూకాంబిక అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తు నీటి అవసరాలను తీర్చేందుకు బాధ్యతగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే బడేటి చంటి

పజా భూమి ఏలూరు ప్రతినిధి





ప్రజల భవిష్యత్ నీటి అవసరాలను తీర్చేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఈ వేసవిలో ఏలూరు నియోజకవర్గంలో ఎక్కడా నీటిఎద్దడి తలెత్తకుండా సమర్ధవంతమైన చర్యలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజల కనీస అవసరాలను తీర్చేందుకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి నిరంతరాయంగా, సమర్ధవంతంగా శ్రమిస్తున్నారు. ఇదేక్రమంలో ఏపి అసెంబ్లీలోనూ ఆయా సమస్యల వాణిని గట్టిగా వినిపించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. త్రాగునీటి సమస్యను సైతం అసెంబ్లీలో ప్రస్తావించిన ఆయన, ఆ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు చేపట్టారు. తాజాగా మంగళ వారం ఏలూరు మల్కాపురంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి, అక్కడ కృష్ణ కెనాల్ నుండి మోటార్ల ద్వారా ట్యాంకును నింపే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధి . కారులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రస్తుతం 17 మోటార్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నింపే ప్రయత్నం జరుగుతోందన్నారు. కాలువను మరోవారం రోజుల పాటూ అదనంగా వదలాలని సంబంధిత మంత్రిని కోరానన్న ఎమ్మెల్యే చంటి, ఆ దిశగా సఫలికృతమవ్వడం సంతోషాన్నిచ్చిందన్నారు. దీంతో యుద్ధప్రాతిపదికన 17 మోటార్ల సాయంతో కాలువ నుండి నీటిని తోడే ప్రయత్నంలో భాగంగా రాత్రింబవళ్ళు చేసిన కృషిఫలితంగా ట్యాంకులో ప్రస్తుత నీటిమట్టం 11 మీటర్లకు చేరుకుందన్నారు. ఆ స్థాయి 14 మీటర్లకు చేరుకుంటే భవిష్యత్తులో నీటి కష్టాలు తప్పుతాయని, ప్రజలు కూడా నీటిని వృథాచేయకుండా బాధ్యతాయుతంగా మెలగాలని ఎమ్మెల్యే చంటి సూచించారు. ఆయన వెంట ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, ఎంఈ సురేంద్రబాబు, ఏఈలు సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ సబన శ్రీనివాస్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి పాల్గొన్నారు

# ఆప్కాస్ పై విధి విధానాలు ప్రకటించాలి....

**ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే....**

**ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస రావు...**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

ఆప్కాస్ పై ప్రభుత్వం తక్షణం విధి విధానాలను ప్రకటించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి డాంగే,ఏపి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం యలగాడ శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ డాంగే, భజంత్రీ శ్రీనివాసరావులు మాట్లాడుతూఆప్కాస్సమస్యను నివృత్తి చేయాల్సిన బాధ్యత అటు ప్రభుత్వంపై ఇటు అధికారులపై ఎంతైనా ఉందన్నారు. కొన్ని నెలల క్రితం ఆప్కాస్ రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రివర్గం తెలపడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గత నెల 11న విజయవాడలో మున్సిపల్ కార్మికులు మహా ధర్నానిర్వహించిన తరుణంలో రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ఆప్కాస్ పై మంత్రివర్గ ఉప సంఘం వేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, అయితే మంత్రివర్గ ఉప సంఘం ఏమి నిర్ణయిస్తుందో తెలియక ముందే ఆప్కాస్ రద్దు అవుతున్నట్లువదంతులు వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సత్వరం మున్సిపల్ కార్మికుల అనుమానాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెరుగుదలపై గత సమ్మెలో నాటి ప్రభుత్వం ఒప్పందం తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ ఏలూరు నగర సమితి సభ్యులు ఇంటి అశోక్,కాకాని సుబ్బారావు,ఏ ప్రసాద్, ఫెడారివంశీ,అల్లం పెద్దిరాజు, పొన్నాడ మల్లేశ్వరరావు, మాదుగుల జగదీష్,అంత రాజ్ లీల, ప్రసాద్,ఎస్ సతీష్,బంగారు లోకేష్,తంగిల ఉమా తదితరులు పాల్గొన్నారు.




ప్రజాభూమి
కాకినాడ

# రాజ్యాంగ నిర్మాతకు అవమానం

**దోషులు ఎవరైనా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి**

**శంఖవరం ఘటనను వైసీపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది**

**వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండలు వేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఈ ఘటన పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం చిరస్మరణీయ కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఈ విధంగా అవమానించడం దారుణమైన విషయం అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆయన రచించిన రాజ్యాంగం వల్లే స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు..అన్ని వర్గాల ప్రజలు ఇటువంటి దుశ్చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ ఘటనకు బాధ్యులైన నిందితులు ఏ కులానికి చెందిన, ఏ మతానికి చెందిన, ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా వారిని అరెస్టు చేసి చట్టపరిధిలో కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటన లో పోలీసుల విచారణకు వైసిపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని కోరారు.శంఖవరం ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు అవమానం

**శంఖవరం లో జరిగిన సంఘటను తీవ్రంగా ఖండించిన మురళీరాజు**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండలు వేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పత్తిపాడు వైఎస్ ఆర్సిపి నాయకులు, ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీకృష్ణరాజు ఈ ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం జిల్లాస్థాయి పోలీస్ అధికారి వారిని నియమించి దోషులు ఎంతటి వాళ్ళ యినా కఠినంగా శిక్షించాలని ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ప్రత్తిపాడు నియోజ కవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జరిగిన సంఘటన దురదృష్టకరం, అందరూ సంయమనం పాటించాలి

**శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా**



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

శంఖవరం మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో కొందరు ఆకతాయిలు డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి ఆ మహనీయుని అవమానించిన సమాచారం తెలిసిన వెంటనే శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా స్పందిస్తూ ఈ అఘాయిత్యానికి పాల్పడిన దుండ ౕగులను వెంటనే గుర్తించి, వారిని శిక్షించాల్సిం దిగా కోరారు. ఇటువంటి దుందుడుకు చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆమె అన్నారు. ఇప్పటికే స్థానిక పోలీసు జిల్లా ఎస్ పి , హోం మంత్రి అనిత తో తాను మాట్లాడానని, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కొరన్నారు. ప్రజలందరూ సంయమనం పాటించాలని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ విజ్ఞప్తి చేసారు .


## జగ్గంపేటలో అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజా భూమి జగ్గంపేట



అగ్నిమపక వారోత్సవాలు సందర్భంగా ది. 15.04.2025 జగ్గంపేట గ్రామం నందు ప్రెజలకు కరపత్రంలు పంచి పెట్టి జగ్గంపేట బస్సు స్టేషన్ వద్ద అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియపరచి వాటర్ డెమో చేసి చూపించి కార్యక్రమం ముగించందమైనది ,

## రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా రాజు నాయుడు విశాఖపట్నం బదిలీ.



ప్రజాభూమి,రామచంద్రపురం .

రాష్ట్రంలో పలువురు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ సిబ్బంది బదిలీల్లో బాగంగా అమలాపురం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న కే.వి. ఆర్. రాజు రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కానున్నారు. ప్రస్తుతం రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న అయ్యప్ప నాయుడు గ్రేటర్ విశాఖ బదిలీ అయ్యారు.అయితే అమలాపురం మున్సిపల్ కమిషనర్ గా ఇంకా ఎవరిని నియమించలేని కారణంగా అక్కడ అమలాపురంలో నియమించిన అనంతరం రాజు ఇక్కడ రామచంద్రపురంలో మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టే ఆకాశం ఉంది .

# వివేకానంద సేవా సమితి సేవా కార్యక్రమాలు అభినందనీయం:డాక్టర్ సౌమ్య మైఖేల్

**గొడే హరీష్,బంగారు ప్రసాదులని అభినందించిన డాక్టర్ సౌమ్య మైఖేల్,మైరాల నాగేశ్వరరావు**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





గొడే హరీష్,బంగారు ప్రసాద్ వంటి యువత సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం అభినందనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రా నికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి జివిఆర్ రియల్ ఎస్టేట్ అధినేతలు గొడే హరీష్,బంగారు ప్రసాద్ ఆర్థిక సహాయం అందించారు.ఈ మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్ ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉండడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు.మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు సహకరిస్తే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలైన గొడే హరీష్,బంగారు ప్రసాద్ ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పోటు నాని, మద్దాల అంజి,బొల్లు మనోజ్ బాబు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ అధికారి ఏలేశ్వరం మండలంలో పర్యటన...

**ఆదివారం వీచిన ఈదురుగాలిలో నష్టపరిహారం పై సర్వే జరిపిన ఉద్యాన శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారులు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ప్రత్తిపాడు ఉద్యాన అధికారి ఏ.శ్రీవల్లి, మండల వ్యవసాయ శాఖ అధికారి బి. జ్యోతి లు మాట్లాడుతూ గత ఆదివారం వీచిన ఈదురు గాలులు ఆకాల వర్షం కారణంగా ఏలేశ్వరం మండలంలో తిరుమలి, ఎర్రవరం, పేరవరం, సిరిపురం, మర్రివిడు, పెద్దనాపల్లి గ్రామాలో సుమారు 105 ఎకరాలో అరటి తోటలు నష్టం పోయినట్లు ముందస్తు ప్రాథమిక నష్టం నివేధిక ఉన్నత అధికారులకు ఇవ్వటం జరిగిందని వారు తెలిపారు . నష్టపోయిన అరటి రైతులు తమ రైతు సేవ కేంద్రం సిబ్బందినీ సంప్రదించి 1బి ,ఆధార్ కార్డ్,బ్యాంక్ అకౌంట్ జెరాక్స కాపీలు ఫీల్డ్ ఫోటోనీ అందించవలసిందిగా కోరుతున్నాము. ఈదురు గాలులకు దెబ్బ తిన్న అరటి తోట రైతులకు సస్య రక్షణ చర్యలు తెలపడం జరిగింది.తిరుమాలి,ఎర్రవరం గ్రామాలల్లో అరటి తోటలను పరిశీలిం చడం జరిగిందని చెప్పారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

**తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్**

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నాగుమల్లి మణికంఠ రాజనాల శ్రీను, దర్శకత్వం మాదారపు వీరబాబు,సూరపురెడ్డి నరేష్,కురుమళ్ళ నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్,డ్రిల్ మాస్టారు,కనకరాజు, సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ పుట్టినరోజు వేడుకలు

**హాజరై ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో గునిపే భరత్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నవీన్ కేక్ కట్ చేసి భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ మా గురువు దైవం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమక్షంలో పుట్టినరోజు చేసుకుని ఆయన ఆశీస్సులు తీసుకోవడం, నవీన్ గారి ఆశీస్సులు కూడా తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు, మండపాక అప్పన్న దొర, చీకట్ల శ్రీను, జిమ్ లక్ష్మణ్, ఆకాశపు కిరణ్ కుమార్, సాఖ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యజ్ఞ వల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభలు

**ముఖ్యఅతిథిలుగా హాజరైన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి**

ప్రజా భూమి జగ్గంపేట





ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా, పెదవేగి మండలం ముందూరు క్షేత్రంలో గల శ్రీ యజ్ఞ వల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభలు ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మొదటిరోజు 15వ తేదీ మంగళవారం ఈ మహాసభలకు ముఖ్యఅతిథిలుగా జగ్గంపేట నుండి భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. నాగేంద్ర చౌదరిని ఘనంగా సత్కరించిన అభినవ వివేకానంద పూజ్య స్వామీజీ డాక్టర్ కృష్ణ చరణా నంద భారతి స్వాములవారు శ్రీ యజ్ఞ ఫల్క్య రాజా ఆశ్రమ పీఠాధిపతులు, భారతీయ ధర్మ పరిషత్ జాతీయ అధ్యక్షులు, అఖిలభారత సాధు పరిషత్ ప్రధాన కార్యదర్శి, ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటించాలని గోవులను పూజించాలని హిందూ ధర్మం ఆచరించాలని దీనికోసం తన వంతు బాధ్యతగా సనాతన ధర్మ ప్రచారం నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ స్వామీజీలు మఠాధిపతులు, పీఠాధిపతులు అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేసే అభివృద్ధి పథకాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



**కాకినాడ కలెక్టర్ షణ్ముఖన్ సగిలి**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకాదినకర్ కాకినాడజిల్లా లో " కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబందించిన అంశాల పైన జిల్లా కలెక్టర్ ఎస్. షాన్ మోహన్ సమన్వయంతో సమీక్ష " చేశారు, శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష కు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికాసితభారత్ 2047 - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో నిర్వహించే కార్యాచరణ ద్వారానే నెల్లల్ల పరిధిలోని ఇప్పుడున్న సవాళ్లను అధిగమించి విజయవంతంగా " వికసిత కాకినాడ జిల్లా " గా రూపుదిద్దవచ్చు అనే లక్ష్యంతో సమీక్ష జరిగింది. సమీక్షలో ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం మరియు 2019 - 24 మధ్య జరిగిన అవకతవకలు మరియు ప్రస్తుత అమలు తీరు పైన , ప్రతి గ్రామ పరిధిలోని ప్రతి గృహానికి సురక్షిత త్రాగు నీరు ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్‌బిజీవన్‌బిమిషన్ అమలు తీరు , కాకినాడ పట్టణం లో స్మార్ట్ సిటీ మరియు అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాల పైన, గ్రామీణసడక్‌బియోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎంఆవాసయోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను పోర్ట్ ఆధారిత వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి , పర్యాటక రంగం అభివృద్ధి మరియు జిల్లాలో పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్ గారు మరియు అధికారులతో సమీక్ష చేయడం జరిగింది.

ఉపాధిహామీపథకం

ఈ సంవత్సరం ఉపాధి హామీ బడ్జెట్ మెటీరియల్ కాంపోనెంట్ కోట్లలో ఇప్పటివరకు 126.69 కోట్లు వాస్తవ వ్యయం జరిగింది. అలాగే వేతనాల బడ్జెట్ లో 96% పూర్తి చేసుకొని 189.44 కోట్లు వాస్తవ చెల్లింపులు జరిగాయి. గత 5 సంవత్సరాలు ఉపాధి హామీ మెటీరియల్ మరియు లేబర్ కాంపోనెంట్ బడ్జెట్ మరియు వాస్తవంగా చేసిన ఖర్చు చేసిన వివరాలను మరియు నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసిన వివరాలు ఇవ్వమని అధికారులను ఆదేశించడం జరిగింది, గత 5 సంవత్సరాలలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయం ద్వార కల్పించిన ఆస్తుల నాణ్యత మరియు నిబంధనలకు విరుద్ధంగా చేసిన వ్యయం పైనా విచారణ చేయమని జిల్లా కలెక్టర్ కు చెప్పడం జరిగింది. ఒక రోజుకు ఉపాధిహామీ వేతనం రూ. 300 అయితే జిల్లాలో సగటున రూ. 253 ఈఇంకా పెంచేందుకు కృషి చేయాలి. అలాగే అర్హత కలిగిన కుటుంబానికి నిర్దేశిత 100 రోజుల పనిదినాలలో సగటున 45 రోజుల పనిదినాలు మాత్రమే వినియోగించుకున్నందున పనిదినాల వినియోగం పెంచాలని అధికారులకు తెలపడం జరిగింది. పల్లె పండుగ క్రింద సీసీ రోడ్లు లక్ష్యంలో 93 % సాధించి 146.42 కిమీ మరియు పశువుల షెడ్ల నిర్మాణం లక్ష్యానికి మించి 149% తో 1045 షెడ్లను పూర్తి చేసినట్లు అధికారుల నివేదికలు చెబుతున్నాయి. నీటి నిర్వహణ పనులు చాలా మందకొడిగా ఫార్మ్ పండ్స్ లక్ష్యంలో 4% పూర్తి చేసుకొని 84 , సోక్ పిట్లు లక్ష్యంలో 24% పూర్తి చేసుకొని 955 మరియు రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ లక్ష్యంలో 31% పూర్తి చేసుకొని 39 పూర్తి చేశారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ లక్ష్యంలో 68% పూర్తి చేసుకొని 679.28 ఎకరాలను పూర్తి చేశారు. పంచ ప్రాధాన్యల క్రింద 2025 - 26 సంవత్సరానికిసగటు వేతనం రూ. 307/- లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

జల్ జీవన్ మిషన్ :గత 5 సంవత్సరాలు జల్ జీవన్ మిషన్ దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత లేకుండా 2019-24 మధ్య పనులు చేయడం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ గారు నిర్దేశించిన లక్ష్యాలు నెల్లూరు జిల్లా చేరుకోలేక పోయింది. 2019 - 24 మధ్య గత ప్రభుత్వం 1,007 పనులను రూ. 498.59 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి మొత్తం 526 పనులు పూర్తి అయినట్లు చూపుతున్న గణాంకాలు పనులలో నాణ్యత పైన అనుమానాలు వస్తున్నాయి, 481 పనులు జరుగుతున్నట్లు అధికారులు చెప్పారు. జిల్లాలో మొత్తం గ్రామీణ ప్రాంతంలో 3.89 లక్షల గృహాలకు గాను 3.16 లక్షల గృహాలకు నీటి కుళాయిలు బిగించినట్లు, మరొక 73 వేల కుళాయిల పనులు జరుగుతున్నట్లు లెక్కలు ఉన్నా కుళాయిలలో నీరు రావడం లేదు అనేది నిజం , దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత ఆధారంగా పల్స్ సర్వే అనంతరం ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీరు కుళాయి ద్వారా ఇవ్వాలంటే ఇప్పుడు రూ. 1,650 కోట్లు అవసరం అవుతున్నాయి అని అధికారులు ఇచ్చిన లెక్కలు చెబుతున్నాయి. గత ప్రభుత్వం సకాలంలో నాణ్యతతో ప్రణాళిక బద్ధంగా పనులు చేయలేదు కాబట్టి ఇప్పుడు సవరించిన వ్యయంతో పనులు పూర్తి చేయవలసి వస్తుంది. ఇప్పటి వరకు 50 శాతం పైగా పనులు పూర్తి అయ్యినప్పుడు 3.89 లక్షల గృహాలకు గాను 3.16 లక్షల గృహాలకు కుళాయిలు బిగిస్తే మరో రూ. 1,650 కోట్లు అవసరం అంటే నిబంధలు మేరకు పనులు అయ్యాయి అని ఎలా చెబుతారని అధికారులను అడగడం జరిగింది, పల్స్ సర్వే ప్రకారం సమాచారం లోపాలు లేకుండా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## వైసిపి జిల్లా అధ్యక్షుడుచిర్ల జగ్గిరెడ్డి ని అభినందించిన వైసిపి శ్రేణులు



ప్రజాభూమి అమలాపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వైఎస్సార్ సిపి అధ్యక్షుడిగా మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి నియ మితులయ్యారు.ఈ సంద ర్భంగా జిల్లాలోని వైఎస్సార్ పార్టీ శ్రేణుల అభిమానులు ఆయనను కలిసి అభినందించే కార్యక్రమాలు చేప ట్టారు. అమలాపురం అసెంబ్లీ నియో జక వర్గ సీనియర్ వైఎస్సార్ సిపి నాయకుడు కుంచే రమణారావునాయకత్వంలో మంగళవారం గోపాలపురంలోని జగ్గిరెడ్డి స్వగృ హంలో ఆయనను కలసి రమణారావు దుశ్శాలువా కప్పి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జగ్గిరెడ్డి నాయకత్వంలో జిల్లాలో వైఎస్సార్సిపి మరింత బలో పేతం అవుతుందన్న ఆశాభావాన్ని రమణారావు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లా డుతూ జిల్లాలో వైసిపిలోపని చేసే ప్రతీకార్యకర్తకు గుర్తింపు ఉంటుందని పార్టీని బలోపేతం చేసేందుకు సిద్ద పడాలన్నారు. జగ్గిరెడ్డిని అభినందించిన వారిలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, నాయకులు ఊటాల రామాంజనేయులు, నేలపూడి సుగంధ కుమార్,జొన్నాడ చిన్ని,పందిరి సుబ్బరాజు,సాకా సూరిబాబు,గంటా లక్ష్మీప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, కంచర్ల జాన్సన్, పరమట రాజేష్, బుడితి మణికంఠ, ముత్తాబత్తుల గణేష్ బొక్కా వెంకట రమణ పాల్గొన్నారు

## దోహాఖత్తార్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాభూమి అమలాపురం

దోహాఖత్తార్‌లో తెలుగు వారంతాకలసి డాక్టర్ బిఆర్అంబేద్కర్ 134వ పుట్టిన రోజును సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జై భీమ్ యూత్ నాయకులు అంబేద్కర్ అభిమా నులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబెద్కర్ చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితి దైవజనులు డాక్టర్ బిషప్ రాజ్ కుమార్ బళ్ళ , కోటి , ప్రభాకర్, సాయికుమార్, సందీప్ రాజ్ బళ్ళ, జీవన్ కుమార్, నరేంద్ర, తేజ, రాజు, బాబు, ఇలా అనేకమంది అంబేద్కర్ వాదులు, పెద్దలు, స్త్రీలు, యువకులు పాల్గొన్నారు

## ప్రతిబింబంతో పిట్ట పోరాటం..!



ప్రజాభూమి కాజులూరు.

ఒక పక్షి జాతికి చెందిన పిట్ట అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసి వేరొక పిట్ట అని భావించి అద్దాన్ని పొడుచుకుంటూ శతవిదాల పోరాటం చేసి ప్రయత్నించి ఎట్టకేలకు తుర్రుమని ఎగిరిపోయిన అదృశ్యం ఆశ్చర్యం తోపాటు అనందాన్ని కలిగించింది.సృష్టిలో మానవ జాతికి మాత్రమే తెలిసిన అత్యంత అరుదైన అవకాశం వినడం ,మాట్లాడడం , వంటివి ఉన్నప్పటికీ నేటి సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి ఆశాజీవిగా బ్రతకడం మరిచిపోయి అవకాశవాదంతో జీవించేందుకు పోటీపడుతున్నారు. నిత్యజీవితంలో అప్పుడప్పుడు ఇలాంటి దృశ్యాలు కంటబడితే మనిషి జీవితంలో కూడా ఎంతోకొంత మేర నూతన ఆలోచనలు రేకెత్తించి తమ తమ బాధ్యతలు గుర్తించి తమ కర్తవ్యాన్ని సక్రమంగా అమలు చేయడం మొదలు పెట్టేందుకు ఉపక్రమించేందుకు దోహదం చేస్తాయనడంలో సందేహం లేదు.

## నన్నయలో రక్తదాన శిబిరం బ్రోచర్ ఆవిష్కరణ: వి సి ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఏప్రిల్ 22న ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టి3 ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. యూనివర్సిటీలో మంగళవారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రక్తదానం మనుషుల జీవితాలను కాపాడే మహత్తరమైన కార్యమని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములవ్వాలని చెప్పారు. విద్యార్థులలో సేవా భావనను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఏప్రిల్ 22 యూనివర్శిటీలో నిర్వహించబోయే ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనాలని టీ 3 ఫౌండేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, చిట్టిప్రోలు లీలా శంకర్, సుంకర ప్రసన్న కుమార్, అయ్యప్ప, శివ, జగదీశ్ టీ 3 ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ పోలీసులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన డాక్టర్ అగర్వాల్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు కూలింగ్ కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ఏవి అప్పారావు రోడ్డు లో ఉన్న అగర్వాల్ హాస్పిటల్ నందు దాదాపు 300 మంది ట్రాఫిక్ పోలీసులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్తి విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ సంస్థ దేశంలోనే అత్యధిక బ్రాంచ్ లు ఉన్న పేరున్న ముఖ్య కంటి హాస్పిటల్ అని, రాజమహేంద్రవరంలో బ్రాంచ్ కి మంచి పేరు ఉందని, ట్రాఫిక్ పోలీసులకు, పోలీస్ డిపార్ట్మెంట్ కి వారు చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఎండాకాలంలో నిత్యం ఎండలో



నిలబడుతూ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఉచితంగా కూలింగ్ కళ్ళజోళ్లను ఇవ్వటం సంతోషించ దగ్గ విషయమని ఎస్పీ అన్నారు. ఈరోజు దాదాపుగా మంది ట్రాఫిక్ పోలీసులు డాక్టర్ అగర్వాల్ సంస్థ ద్వారా ఈ వేసవికాలంలో ట్రాఫిక్ పోలీసులు ఎండలో కంటికి ఇబ్బంది పడకుండా చల్లటి కళ్ళజోడును ఉచితంగా అందించడం హర్షించతగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అగర్వాల్ సంస్థ మేనేజర్ డైరెక్టర్ సత్తి విజయ్ మాట్లాడుతూ మా సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు దేశంలోనే కాకుండా మన రాష్ట్రంలో రాజమండ్రి బ్రాంచ్ లో నిత్యం ఎండలో కష్టపడే ట్రాఫిక్ పోలీసులకు కూలింగ్ కళ్ళజోళ్ళు అందజేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీకి అడిషనల్ ఎస్పీకి, డీఎస్పీ లకు, ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సత్తి విజయ, డాక్టర్ వరప్రసాద్ కార్యం శెట్టి( కేట్రాక్ట్ ఫాకో నిపుణులు), జయకుమార్ రెడ్డి( రీజినల్ మేనేజర్, కార్పొరేట్ రిలేషన్స్ ఏపీ ), అఖిల్ (క్లస్టర్ మేనేజర్– ఆపరేషన్స్), అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ అర్జున్, అడిషనల్ ఎస్పీ ఆర్మ్డ్ చెంచిరెడ్డి, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

### పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన సత్యం.

ప్రజాభూమి,రామచంద్రపురం.



కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన కర్తవ్యమని, వారి సంక్షేమం కోసం పార్టీ అధిష్టానం కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం పేర్కొన్నారు. మంగళవారం ఆయన బూత్ నెంబర్ 20, 21, 22 లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఇతర సభ్యులకు సత్యం చేతుల మీదుగా పార్టీ సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కోటికి పైగా సభ్యులు చేరి చరిత్ర సృష్టించారని, ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ కి దక్కుతుందన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, ఆపద సమయంలో ఇన్సూరెన్స్ వచ్చేలా మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అభినందనీయమన్నారు. కార్యకర్తలే పార్టీకి కొండంత బలమని, వారి సంరక్షణ చూసుకోవడం మాబాధ్యత అన్నారు. నీతి, నిబద్ధతకు, క్రమశిక్షణకు తెలుగుదేశం పార్టీ మారుపేరని అన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ అండ్ టెక్నాలజీ పై ఇంటరాక్షన్ ప్రోగ్రాం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాలులో మంగళవారం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఇంజనీరింగ్ అధ్యాపకులకు ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ, అడ్వాన్సుడ్ సిస్టమ్స్ లేబరేటరీ డి.ఆర్.డి.ఓ. హైదరాబాద్ సైంటిస్ట్–ఎఫ్ డాక్టర్ కె వీర బ్రహ్మం హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన శాస్త్ర, సాంకేతిక సూచనలు సలహాలు అందించాలని కోరారు. నూతన ఆలోచనలతో విశ్వవిద్యాల యాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అన్ని విభాగాలు వినూత్న విధానంలో ప్రాజెక్టులు నిర్వహించడం విద్యార్థుల సహకారంతో నూతన ఆవిష్కరణలు తీసుకురావడం వంటి ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. సైంటిస్ట్ డాక్టర్ కె వీరబ్రహ్మం మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అధ్యాపకులు భవిష్యత్తు సమాజానికి ప్రయోజనకరమైన ప్రాజెక్టు ప్రపోజల్స్ సిద్ధం చేయాలన్నారు. వివిధ సంస్థల నుండి విశ్వవిద్యాలయానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ తీసుకువచ్చి అభివృద్ధి పరిచే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆధ్యాపకులకు సూచించారు. యూనివర్సిటీలో ఇన్నైడ్ ఇండస్ట్రీస్ నెలకొల్పాలని, స్మాల్ స్కిల్ ఇండస్ట్రీస్ ప్రారంభించాలన్నారు. వివిధ కంపెనీలతో అనుసంధానమై ప్రాజెక్టులు నిర్వహించాలని సూచించారు. దీనిపై స్పందించిన వీసీ అన్ని విభాగాల అధ్యాపకులు తమ విభాగాలను అభివృద్ధిపరిచే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. యూనివర్సిటీలో వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టంను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తామ న్నారు. ఏఐ కంప్యూటింగ్ ల్యాబ్, డ్రోన్ ల్యాబ్, ఐఓటి ల్యాబ్ వంటివి యూనివర్సిటీకి ఎంతో అవసరమని గుర్తు చేశారు. సైంటిస్ట్ వీరబ్రహ్మం సూచనలు సలహాలు విశ్వవిద్యాలయానికి ఎంతో ప్రయోజనం కరంగా ఉన్నాయని, వారి సహకారంతో అధ్యాపకులు నూతన ఆవిష్కరణలు తీసుకురావాలన్నారు. సైంటిస్ట్ వీర బ్రహ్మంను సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. అనంతరం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విద్యార్థులతో ప్రాజెక్టులు, ఇంటెన్షిప్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య పి సురేష్ వర్మ, విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు పై విచారణ చేపట్టండి. రామచంద్రపురం ఆర్డీవో అఖిల ఆదేశాలు.

### అధికారులు అవినీతి ఫిర్యాదుపై స్పందన.

ప్రజాభూమి,రామచంద్రపురం.






రామచంద్రపురం పట్టణంలో సచివాలయం కార్యదర్శులు లంచాలు ఇవ్వకపోతే పనులు చేయడందని చేసిన ఫిర్యాదు మేరకు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల స్పందించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ నాయుడు రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి లకు సమగ్ర విచారణ జరిపి నిబంధన మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పట్టణానికి చెందిన జి శ్రీను రామచంద్రపురం పట్టణ, రూరల్ లో కార్యదర్శులు అవినీతిపై రామచంద్రపురం ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు.విదినిర్వాహణలో కార్యదర్శులు ఏపని చేయాలన్నా లంచాలు తీసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు .ఖాళీ స్థలం, ఇంటికి , ఇంటి పన్ను పేరు మార్చడానికి, అడ్మిన్ సెక్రటరీలు 2 వేల నుండి 10 వేల వరకు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు . ఆ సొమ్ములు మాపై అదికారులకు ఇవ్వాలి అని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.హౌసింగ్ బోర్డు కాలనీ సచివాలయం అడ్మిన్ మాచరయ్య ఖాళీ స్థలంకి పన్ను వేయడానికి ఒకరి దగ్గర నుండి 8 వేలు రూపాయలు తీసుకున్నట్లు పేర్కొన్నారు .అలాగే ,బ్రాడీపేట సచివాలయం అడ్మిన్ సత్యశ్రీ పన్ను పేరు మార్చడానికి 4 వేలు డిమాండ్ చేస్తున్నట్లు, గంగుమళ్ళ వారి వీధి సచివాలయంలో ఇంటి పన్ను వేయడానికి 5వేలు రూపాయలు,రామకృష్ణ సెంటర్ సచివాలయంలో పన్ను మార్పుకు 6వేలు తీసుకున్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఇలా ప్రతీ సచివాలయాలలో అడ్మిన్ సెక్రెటరీలు లంచం లేకుండా పనులు చేయడం లేదని, వాళ్ళు అడిగినంత ఇవ్వకపోతే ప్లాన్ కాఫీ , ఇసి ఇవ్వకుండా, ఏవో కుంటిసాకులు చెప్పి దస్తావేజులో కొలతలకు, ఇక్కడి కొలతలకు సరిపోవడం లేదని. రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్లి చెక్ చేయించుకోండి కాళ్లు అరిగేలా తిప్పడం జరుగుతుందన్నారు . అదేమిటి అని ఏమైనా అడిగినా చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరుగుతుందని, అయితే ఈవిషయంలో 5వ 3వ వార్డు సచివాలయం అడ్మిన్లు అయితే చాలా నిర్లక్ష్యం, దురుసుగా సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. వీళ్ళ చేతికి అడిగినంత ఇచ్చేస్తే మాత్రం ఎక్కడలేని మర్యాదగా, నెమ్మది సమాధానాలు చెబుతున్నారు.అడిగినంత ఇవ్వకపోతే కొంతమంది టాక్స్ ఎక్కువ వేస్తున్నారని పేర్కొన్నారు .రామచంద్రపురం మున్సిపాలిటీలోని సచివలయాలలో అడ్మిన్ సెక్రెటరీల పని తీరు ఇలా ఉందని వీరి కోసం ఎప్పుడు సచివాలయాకి వెళ్ళినా అక్కడ ఉండరని ఫోన్ చేస్తే కాల్ లిఫ్ట్ చేయరని అవినీతికి పాల్పడుతున్న ఇలాంటి కార్యదర్శులను సస్పెండ్ చేయాలని ఆర్డీవో కి ఇచ్చిన ఫిర్యాదులో శ్రీను పేర్కొన్నాడు. దీంతో ఆర్డీవో అఖిల స్పందించి ఆయా సచివాలయ కార్యదర్శులు పనితీరుపై విచారణ చేసి తగు చర్యలకు సిఫార్సు చేస్తూ ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. ఎంత పకడ్బందీగా ఆధారాలతో సహా శ్రీను చేసిన ఫిర్యాదుపై అధికారులు ఏరకంగా స్పందించి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.

## ప్రతి ఆడపడుచుకు పట్టుచీర అందేలా చర్యలు...

### శ్రీ నూకాలమ్మ అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల..

### లక్కీడ్రా నిర్వహించి 210 మంది మహిళలకు పట్టుచీరలు పంపిణి

ప్రజా భూమి గోకవరం



కోరుకొండ మండలం బోల్లెద్దుపాలెం గ్రామంలోని మాతృశ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఆలయ వద్ద మంగళవారం నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదలు స్వీకరించి, భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి డ్రాలో గెలుపొందిన 210 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలను కంబాల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ లక్కీడ్రాలో క్రిస్టియన్ మహిళకు కూడా పట్టు చీర లభించింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రంపచోడవరం,రాజానగరం, జగ్గంపేట, మూడు నియోజకవర్గాల్లో ప్రతి ఇంటిలోని ఆడపడుచుకు పట్టు చీర అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు 3,000 వేలు చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలోని జరిగే జాతర, అన్న సమారాధన కార్యక్రమంలో లక్కీ డ్రా నిర్వహించి, డ్రాలో గెలుపొందిన మహిళలకు పట్టు చీరలు అందిస్తున్నామన్నారు. పట్టుచీరలు రాని మహిళలకు మరొక జాతరలో డ్రా నిర్వహించి అడ్రాలో గెలిచిన వారికి అందిస్తున్నామని, ప్రతి ఆడపడుచు కూడా చీరలు అందే అంతవరకు కూడా ప్రతి చోట జరిగే కార్యక్రమంలో డ్రా నిర్వహించి చీరలు అందిస్తుంటామన్నారు. మన ధర్మ పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి కోసం ఏం చేయడానికి అయినా సిద్ధమన్నారు. ఎవరైనా తన వద్దకు సాయం కోసం వస్తే లేదనుకుంటా, వారి కష్టాన్ని తీర్చి తిరిగి పంపిస్తున్నన్నారు. కోరుకొండ మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల అభివృద్ధి లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అనంతరం రాఘవపురం గ్రామంలోని రామాలయం ఆలయాన్ని సందర్శించి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెనకటి రాంబాబు, ఆళఘరి వీర రాఘవులు, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, పద్దరాజు, వీరాంజలి, కర్రీ బండి వెంకటేశ్వరరావు, చింతల దేవి కన్నారావు, పచ్చారి నరసింహమూర్తి, మంగం శివరామకృష్ణ, బత్తిన వీరాంజనేయులు, నేరుటూరి స్వామి, కర్రీ పురుషోత్తం, సురేష్ కుమార్, కరణం కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థిని పై అసభ్యకరంగా ప్రవర్తించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి




ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

కడప నగరంలోని హోమియోపతి వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రభుత్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రిమినల్ కేసు నమోదు చేయాలని మంగళవారం కడప నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాల యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి. అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థులకు విద్యను, మంచి లక్షణాలను బోధించాల్సిన ప్రొఫెసర్ విద్యార్థునీలపై ఫోటో మార్కింగ్ చేసి ఒక అమ్మాయికి ఫోటో పెట్టి అసభ్యకరంగా ప్రవర్తించి ఎవరికైనా చెప్తే మీ మార్కులను తగ్గిస్తాం , ఎగ్జామ్లలో ఫెయిల్ చేస్తామని వేధింపులకు గురి చేస్తున్న మణికంఠ అనే అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్మార్గానికి దిగదారడం దారుణమన్నారు. మరియు జరిగిన సంఘటన వారం అవుతున్న ఆ విద్యార్థిని ఆయనపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ అతని మీద ఇంకా చర్యలు తీసుకోకపోవడం వెనకాల రహస్యమేమిటో అర్థం కావడం లేదు. ఇంత జరుగుతున్న మందలించాల్సిన ప్రిన్సిపల్ సాంబశివమూర్తి ఆయనకు వత్తాసు పలుకుతూ చేస్తూ కళాశాలను,విద్యార్థుల జీవితాలతో చలగాటం వాడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటివారు విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని ఉన్నతాధికారులు వెంటనే దీని పైన చర్యలు తీసుకోవాలని , అతన్ని తక్షణం విధులనుంచి తప్పించి విచారణ జరిపించాలని కోరుచున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. కడప నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు నగర్ నాయకులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేముల గంగమ్మ నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు

ప్రజాభూమి, వేముల



వేముల మండలం గొందిపల్లి గ్రామానికి చెందిన వేముల. గంగమ్మ(70 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు ఓబులేసు, కుమార్తె లు లక్ష్మీదేవి, నారాయణమ్మ, శ్యామల, కోడలు లక్ష్మీదేవి, అల్లుళ్ళు సుబ్బారాయుడు, సుధాకర్, నారాయణ స్వామి, మనవడు గణేష్, మనవరాళ్లు నిరోషా, శ్వేత లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం పై అవగాహనా కలిగి 7093204537 లేదా 9866727534 లకు సమాచారం ఇచ్చి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతుంది ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చిన వారవుతారని కావున ఈ బృహత్కార్యానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్ర దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.




# తాగునీటి నివారణకు చర్యలు- కొత్త బోరు పాయింట్‌కి పూజలు

ప్రజాభూమి, వేంపల్లె

తాగునీటి సమస్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లి గ్రామంలో బోరు పాయింట్ కోసం ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కొత్త బోర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆసుపత్రికి వీల్ చైర్ వితరణ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని జి జి హెచ్ హాస్పిటల్ లో పేషంట్లకు వీల్ చైర్ లు లేక నడవలేని వారు పడుతున్న ఇబ్బందులను గమనించిన మదూరు గ్రామానికి చెందిన ఖగేశ్వర్ ఆసుపత్రికి తన వంతు సాయంగా ఒక వీల్ చైర్ ను ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసులకు మంగళవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి నడవలేని పేషెంట్లు ఆసుపత్రికి వచ్చినప్పుడు ఈ వీల్ చైర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఖగేశ్వర్ చేసిన సాయం మరవలేనిది అన్నారు. అనంతరం డాక్టర్లుఆర్ ఎం ఓ నవీన్ కుమార్ , ఆర్తో సర్జన్ పవన్ కుమార్ బాబు , ఖగేశ్వర్ ను అభినందించారు.

# కూటమి పార్టీ నాయకులు క్రమ మట్టి కుమ్మేస్తున్నారు

## మట్టి మాఫియా, అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలి: వైఎస్ఆర్సీపీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల




కూటమి పార్టీ నాయకులు మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా ఇష్టానుసారంగా చిన్నరంగపురం పరిధిలోగల పిల్లిగుట్టలో మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు అని అక్రమ త్రవ్వక దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి, బాలక్క గారి వెన్నపూస ప్రతాప్ రెడ్డి ,రాజుల వివేకానంద రెడ్డి, రాజుల సుధీర్ రెడ్డి, వెన్నపూస రామ కేశవరెడ్డి లు పెద్ద రంగాపురం వైఎస్ఆర్సీపీ నాయకులు పులివెందుల తహశీల్దార్ నజీర్ అహ్మద్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వైఎస్ఆర్సీపీ నాయకులుమాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ చిన్నరంగాపురం సమీపంలో గల పిల్లిగుట్ట నుంచి అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ లక్షల రూపాయల విలువైన మట్టి రవాణా జరుగుతుంది అని వారన్నారు. ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారన్నారు. నూతన గృహనిర్మాణాలకు,తోటలకు ఈ మట్టిని ఉపయోగి స్తుంటారు వారి అవసరాలను ఆసరాగా చేసుకొని వారి దగ్గర ట్రిప్ ట్రాక్టర్ కు సామాన్యుల వద్ద రూ.2000 ల నుంచి రూ.3000 వేల వరకు డబ్బులు తీసుకుంటున్నారన్నారు.ఇంత జరుగుతు న్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందని ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల రూపాయలు విలువైన మట్టిని తరలిస్తున్నారన్నా రు. మట్టి మాఫియా , రాళ్ల మాఫియా ఆగడాలకు అధికారులు అడ్డుకట్ట వెయ్యకపోతే వైఎస్ఆర్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# వెలుగులోకి 16వ శతాబ్దం నాటి వీరగల్లు....!

## చరిత్ర కారుడు బొమ్మి శెట్టి రమేష్

ప్రజాభూమి:మైదుకూరు



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శెట్టి వారిపల్లి గ్రామంలో 16 శతాబ్దం కాలంనాటి వీరగల్లును వెలుగులోకి తెచ్చినట్టు రచయిత ,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరగల్లు విగ్రహంలో వీరుడు కుడి చేతిలో కత్తి, ఎడమ చేతిలో సంగీత వాయిద్య పరికరాన్ని పట్టుకొన్నట్లు ఉందని చెప్పారు. విగ్రహం పై భాగంలో కొన్ని జంతువులు చిత్రీకరించ బడ్డాయన్నారు. వీరుని యొక్క క్రింది భాగంలో ఒక రేసు కుక్క చెక్కబడి ఉందని తెలిపారు. గ్రామం పై ఏదేని దాడి జరిగినప్పుడు ఆ దాడిని ప్రతిఘటించి వీరమరణానికి గుర్తుగా ఈ వీరగల్లు విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ వీరుడు శైవ భక్తుడు. వీరమరణం పొందక ముందు తన ఎడమ చేతిలో ఉన్న సంగీత వాయిద్య పరికరాన్ని ఆడిస్తూ ,శివుని గురించి ప్రార్థిస్తూ తన్మయత్వం చెంది నాట్యం చేస్తున్నట్లుగా వీరగల్లు ఆనాటి కాలంలో చెక్కబడిందని ఆయన వివరించారు.ఈ వీరగల్లు విగ్రహం గురించి శెట్టివారిపల్లె గ్రామస్తులు కొప్పర్తి కిరణ్ కుమార్ రెడ్డి, కొప్పర్తి పార్థసారధి రెడ్డి (అమెరికా సాఫ్ట్వేర్ ఇంజనీర్) తనకు సమాచారం అందించారన్నారు. గతంలో వర్షాభావ పరిస్థితుల్లో భూమిలో ఉన్న ఈ వీరగల్లు విగ్రహాన్ని కొప్పర్తి బాలసుబ్బారెడ్డి అనే వ్యక్తి బయటకు తీసి పూజలు చేయటంతో వర్షాలు పడేవన్నారు.

ఆ తర్వాత మరలా దీన్నిభూమిలో పాతిపెట్టే వారని తెలిపారు.రహదారి మరమ్మత్తులు, రహదారి విస్తరణ పనులు పలుమార్లు జరుగుతుండడంతో బాల సుబ్బారెడ్డి ఈ విగ్రహాన్ని మరల బయటికి తీసి పెట్టారని రమేష్ వెల్లడించారు. బాల సుబ్బారెడ్డి ప్రస్తుతం కాలం చెందారు.శెట్టివారిపల్లె గ్రామం ప్రముఖ దంత వైద్య నిపుణులు కొప్పర్తి నారాయణరెడ్డి స్వగృహం ఎదురుగా ఈ విరగల్లు విగ్రహం ఉందని తెలిపారు. విగ్రహం గురించి ప్రముఖ స్తపతి ,వాస్తు శిల్ప కళా వచస్పతి ఈమని శివనాగిరెడ్డికి తెలుపుగా ఆయన ఇది 16వ శతాబ్దం కాలం నాటిదని స్పష్టం చేశారని రచయిత చెప్పారు.

# ముస్లింల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన వైసీపీ. ముస్లిం వైకాపా నాయకులు

ప్రజాభూమి పులివెందుల టౌన్




ముస్లింల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు బిల్లులను వెనక్కి తీసుకోవాలని, ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. మంగళవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ముస్లిం నాయకులు నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్బాషా, ముత్తవలీలు బాషా హమీద్, షబ్బీర్, అక్బర్, నూర్, మురారి చింతల సర్పంచ్ బాబా హుస్సేన్, కో ఆప్షన్ ఎంపీటీసీ రజాక్ బాబావలి, బాదుల్లా, ఇలియాజ్ తదితరులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తున్నారు, రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15,16,24 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, క్రిష్టియన్, ఇతర మతస్తులను గాయ పరుస్తున్నట్లు ఉంద న్నారు. లౌకిక వాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దురాగతాలపై సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపిలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ముస్లిం ప్రజల ఆందోళనకు గురి చేస్తున్న వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి రాష్ట్ర ముస్లిం సంఘాలు రుణపడి ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి కాలనీ వల్లి, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పూర్తికాకుండానే శిథిలావస్థకు చేరిన నీటి శుద్ధి కేంద్రం: పాడా నిధులు దుర్వినియోగం

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల పట్టణంలోని నారాయణ పాఠశాల పాఠశాల సమీపంలోని లే అవుట్ లో నీటి శుద్ధి కేంద్రం పూర్తికాకుండానే శిథిలావస్థకు చేరింది. దీంతో పాడ నిధులు దుర్వినియోగం అయింది అని చెప్పవచ్చు. గత ప్రభుత్వం లో ప్రజల కు శుద్ధి నీరు అందించాలని ముఖ్య ఉద్దేశంతో పాడా నిధులతో పట్టణంలోని పలు ప్రాంతాలలో నీటి శుద్ధి కేంద్రాల ను ఏర్పాటు చేశారు. అయితే లేఔట్ లో ఏర్పాటుచేసిన శుద్ధినీటి కేంద్రాన్ని గుత్తేదారులు 90 శాతం పనులు పూర్తి చేశారు. గత వైకాపా ప్రభుత్వంలోనే అధికారుల,గుత్తేదారుల నిర్లక్ష్యంతో పనులు చేయకపోవడంతో అలానే వదిలేశారు. దీంతో నీటి శుద్ధి కేంద్రం పూర్తికాకుండానే శిథిలా వస్థకు చేరుకుంది. నీటి శుద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన ట్యాంకులు,మోటర్లు పాడైపోయాయి . వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. శిథిలావస్థకు చేరుకోవడంతో ఆకతాయిలు మల మూత్రాలు విసర్జించడంతో దుర్వాసన వెదజల్లు తుందని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అంటు న్నారు. అలాగే శుద్ధి కేంద్రం పార్కులో ఉండడంతో చల్లని గాలి పీల్చేందుకు వచ్చే ప్రజలకు, ఆటలు ఆడే పిల్లలకు దుర్వాసన వెదజల్లు ఉండడంతో పార్కు వచ్చే సందర్శకులు కూడా రాకుండా వెను తిరుగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిశుద్ధి కేంద్రాన్ని పూర్తి చేయించి ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధినీరు అందించాలని పలువురు కోరుతున్నారు.

# పన్నులు నిర్దేశించిన సమయంలో కచ్చితంగా వసూలు చేయాలి

ప్రజాభూమి,పులివెందుల అర్బన్





మున్సిపాలిటీకి రావలసిన అన్ని పన్నులను నిర్దేశించిన సమయంలో కచ్చితంగా వసూలు చేయాలిమున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన అన్ని సచివాలయం ల అడ్మిన్,అమెనిటి, వెల్ఫేర్ సెక్రటరీ లతో ఆస్తి పన్ను,నీటిపన్ను వసూళ్ల గురించి సచివాలయం వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025బి2026 సం “ నకు ఆస్తి పన్ను పూర్తి మొత్తం చెల్లించిన వారికి ప్రభుత్వం కల్పించి న 5 శాతం పన్ను రాయితీ గురించి,పాత బకాయి లు ఏకకాలంలో చెల్లించిన వారికి వడ్డీ మొత్తం లో 50 శాతం రిబేటు గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిచే ఆస్తి పన్ను కట్టించాలన్నారు. అలాగే అనధికార కులాయిలను రెగ్యులర్ చేయిస్తూ నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఆస్తి పన్ను మరియు నీటి పన్ను నిర్దేశించిన సమయంలో కచ్చితంగా వసూలు చేయాలన్నారు.విధుల యందు నిర్లక్షం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నా రు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ముని కుమార్, సచివాలయం నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పురుమామిళ్ల:



అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండా రెడ్డి, కాసినాయన సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మరియు పోరుమామిళ్ల సర్కిల్ సిబ్బంది అందరితో కలిసి మంగళవారం తెల్లవారుజామున పోరుమామిళ్ల టౌన్ లోని సుందరయ్య కాలనీ నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆ కాలనీలో గంజాయి గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు గూర్చి సోదా చేయడం జరిగింది తర్వాత ఎటువంటిరికార్డ్స్ లేని వాహనాలను చెక్ చేసి 6 బైక్ లను స్వాధీనం చేసు కోవడం జరిగింది. కాలనీవాసులతో మీటింగ్ నిర్వహించి ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఈ ఏరియాలో కనిపించినట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలి అని, రికార్డ్స్ లేని వాహ నాలు కొనవద్దని, సైబర్ క్రైమ్, రోడ్డు ఆక్సిడెంట్ ల గురించి అవగాహన కలిగించడం జరిగిందని పేర్కొన్నారు.



# ఈదురుగాలులలకు దెబ్బతిన్న అరటిపంటను పరిశీలించిన హై లెవెల్ కెనాన్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)





లింగాల మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలులకు గుణకనపల్లె,పెద్దకుడాల తదితర గ్రామాల్లో అరటిపంట నేలకొరగడంతో నష్టపోయి న అరటి తోటలను , రైతులను లింగాల మండల టీడీపీ నాయకులు లింగాల మండలం ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి, కడప జిల్లా టిడిపి కార్యదర్శి గడ్డం అమర్, రాఘవరెడ్డి లతో కలిసి తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పరిశీలిం చి, వారిని పరామర్శించారు .ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ అకాలంగా వీచిన ఈదురు గాలులురైతన్నలను కోలుకునిదెబ్బతీసింది అన్నారు. కాయలతో ఉన్నఅరటి చెట్లు నేలకొరగ డం చాలా బాధాకరమన్నారు. నష్టపోయిన రైతాంగానికి వెన్నుదన్నుగా ఉంటామని రైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చింతకుంట లో ఎంపీడీవోవిస్తృత పర్యటన

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో మంగళవారం ఎంపీడీవో ముకుంద రెడ్డి గ్రామ సందర్శనం లో భాగంగా పంచాయతీలో విస్తృత పర్యటన చేశారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఎస్ డబ్ల్యూ పిసి, అంగన్వాడి, పాఠశాల ను ఉపాధి పనులను తదితర ప్రభుత్వ కార్యాలయం సందర్శించి పరిశీలించారు. అలాగే చింతకుంట కొండపై కొలువైన పురాతన శివాలయాన్ని అదే కొండపైన ఆదిమానవుల నివాస ప్రాంతాన్ని, వారు గీసిన రేఖాచిత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రా రెడ్డి, ఏపీఓ గంగయ్య, కార్యదర్శి విద్యాసాగర్, లక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి



## అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా గ్యాస్ ప్రమాదాలపై అవగాహన

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు అనగా మార్కాపురంలోని సుందరయ్య కాలనీ నందు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. అక్కడి ప్రజలకు యూగృహములలో జరుగు ప్రమాదాల గురించి అవగాహన కల్పించి మరియు అదేవిధంగా నివారణ చర్యలు గురించి వారికి తెలియజేయడం జరిగింది. గృహములలో సంభవించు గ్యాస్ లీకేజ్ ఫైర్ ల గురించి అవగాహన కల్పించి వాటిని ఏ విధంగా నివారించాలో వారికి తెలియజేయడం జరిగింది. తరువాత రైల్వే స్టేషన్ నందు అక్కడికి ప్రజలకు పాంప్లెట్లను పంచడం జరిగింది.

## ఔషధ స్థిరత్వం, షెల్ఫ్ లైఫ్ పై ప్యాకేజింగ్ ప్రభావం

ప్రజాభూమి, రామచంద్రపురం




ఔషధ నాణ్యత, స్థిరత్వం మరియు భద్రతను కాపాడటంలో ఫార్మా స్యూటికల్ ప్యాకేజింగ్ చాలా ముఖ్యమైనదని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్, హైదరాబాద్ డెప్యూటి డైరెక్టర్ నటరాజ్ నందమూరు పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో "ప్యాకేజింగ్ ప్రభావం" అనే అంశం పై ఒక రోజు జాతీయ వర్కషాప్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తగా 'హాజరైన : నటరాజ్ నందమూరు మాట్లాడుతూ ప్యాకేజింగ్ ఔషధం యొక్క భౌతిక మరియు రసాయన లక్షణాలకు అనుగుణంగా ఉండాలని తద్వారా ఔషధ నాణ్యతను పెంపొందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంతో కళాశాల అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు బోధన సిచ్చింది, విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్యాకేజింగ్ ప్రభావం పై అవగాహన కల్పించారు.

## వరల్డ్ ఆర్ట్ డే

ప్రజాభూమి, వేంపల్లె



వరల్డ్ ఆర్ట్ డే సందర్భంగా స్థానిక పట్టణంలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం బాలుర ఉన్నత పాఠశాల నందు కొంత మంది విద్యార్థులతో చిత్రలేఖనం వేయించడం జరిగింది. ఇందులో విద్యార్థులు రకరకాల చిత్రాలను ఆర్ట్ రూపంలో వేశారు. పకృతి చిత్రలేఖనం, లెటర్స్ చిత్రలేఖనం, అలాగే పక్షుల, జంతువుల చిత్రలేఖన నైపుణ్యాలను గీసి వాటిని ప్రదర్శించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఆర్ట్ పైన ఎంతో ఆసక్తిని కనబరిచారు. ఇందుకుగాను హెచ్ఎం మరియు చిత్రలేఖన ఉపాధ్యాయుడు కె.వి సురేష్ విద్యార్థులను అభినందించి వాళ్ళను ప్రోత్సహించారు.

## నగరిగుట్ట లో పోలీసుల నాకాబంది

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగిరిగుట్టలో మంగళ వారం తెల్లవారుజామున పోలీసులు నాకాబంది నిర్వహించారు. పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ చాంద్ బాషా,రూరల్ సీఐ రమణ, ఎస్సైలు విష్ణు నారా యణ,నారాయణ లు సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి,వాహనాలు తనిఖీ చేశారు. రికార్డులు లేని 16 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్టేషన్ కు తరలించారు. అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా పై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు గ్రామం లో గల ఎస్ సి పాలెం లో గల అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసిడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పోషణ్ వక్వాడా కార్యక్రమం నిర్వహించారు, అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహారం లభించే, విటమిన్లు, కలిగిన తృణదాన్యాలతో కలిగిన, ఆకు కూరలతో కలిగిన లడ్డు, పకోడీలు, బిస్కెట్స్ వంటివి ఆహారం తయారు చేసి పిల్లలకు, గర్భిణీలకు, అందజేసి ఇలాంటి ఆహారం తినాలని అవగాహన కల్పించారు అనంతరం సూపర్ వైజర్ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమం, మహిళలు మరియు పిల్లల పోషకాహారాన్నిమెరుగుపరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక కార్యక్రమం. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో జరుగుతుంది అని 15 రోజుల పాటు ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం పిల్లలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని అరికట్టడం, రక్తహీనతను తగ్గించడం మరియు తక్కువ బరువును నియంత్రించడం వంటి లక్ష్యాలను కలిగి ఉంటుందని తెలిపి అనంతరం అవగాహన ర్యాలీ చేశారు ఈ కార్యక్రమం లో మహిళ పోలీస్ మాధవి, అంగన్వాడీ టీచర్స్ శ్రీధర పద్మావతి,భవనంసత్యనారాయణమ్మ, ఈర్ల నాశరమ్మా, పోలేబోయిన లలిత, పులుకూరి అచ్చమ్మ మహిళలు పాల్గొన్నారు

## ఐఐటి - ప్రోగ్రాం నందు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన కమలా విద్యార్థులు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం కమలా హైస్కూల్ సి బి ఎస్ ఇ విద్యార్థులు ఈ అభ్యసించడం ఐఐటి ప్రోగ్రాంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు 4వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రధమ ద్వితీయ మరియు తృతీయ స్థానంలో ర్యాంకులను సాధించారు విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి ఐఐటి ప్రోగ్రాం ఇన్చార్జ్ జీ.వి. నారాయణ రెడ్డి మరియుపాఠశాలప్రధానోపాధ్యాయులు డా.స్వరూప్ రంజాన్ అభినందించారు



## వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని పుష్పయాగం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం సుప్రభాతంతో స్వామివారి మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన చేపట్టారు. పుష్పయాగం వైభవంగా ప్రారంభమైంది. తులసీదళాలు, మల్లెలు, రోజా, చామంతి, గన్నేరు, సంపంగి, మొగలి దళం తదితర పుష్పాలు, పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి 2.5 టన్నుల పుష్పాలు విరాళంగా అందాయి.ప్రకృతి వైపరీత్యాల నుంచి భక్తులను కాపాడాలని స్వామివారిని ప్రార్థిస్తూ, భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు శ్రీవైష్ణవాలయాలలో పుష్పయాగం నిర్వహిస్తారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తా
### : టిడిపి నాయకుడు భూపేష్ రెడ్డి

ప్రజాభూమి ముద్దనూరు



కార్యకర్తల సమస్యలు పరిష్కరిస్తారని నియోజకవర్గ టిడిపి నాయకుడు భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ అభివృద్ధికి అందరూ కృషిచేసి మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. అలాగే సమావేశానికి విచ్చేసిన కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించారు.అందరి సమస్యలు త్వరలో నెరవేరుస్తామని జటిలమైన కొన్ని విషయాలను అధిష్టానం వరకు కూడా తీసు కెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రామిరెడ్డిపల్లి నాగరాజు కార్యకర్తలు శ్రీకాంత్ ఆది నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించే ప్రసక్తే లేదు -ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

### -హిందూపురం డీఎస్పీ మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తే అలాంటి వ్యక్తులు ఎంతటి వారైనా, ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని హిందూపురం డిఎస్పి మహేష్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి సోషల్ మీడియాలో వైరల్ ఆయన అంశాలు, ఆయా సంఘటనలో అరెస్టు చేసిన వివరాలను డీఎస్పీ వెల్లడించారు. ఈ నెల 8వ హిందూపురం పట్టణ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లికి చెందిన గౌరవ మోహన్ అనే వ్యక్తి తన స్వగ్రామం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామంలో మద్యం మత్తులో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగనమోహన్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు మాట్లాడి తన మొబైల్ లో రికార్డు చేసి తన మిత్రులకు వాట్సాప్ ద్వారా పంపగా సదరు వీడియో ఈ నెల 11వ తేదీ నుండి సోషల్ మీడియాలో నందు వైరల్ అయిందన్నారు. అనుచిత వ్యాఖల వీడియో వైరల్ అనంతరం సదరు గౌరవ మోహన్ ను హతమార్చాలన్న ఉద్దేశంతో 11వ తేదీ రాత్రి సూమారు 10 గంటల సమయంలో అతను హిందూపురం పట్టణం లోని బాలాజీ సర్కిల్ ఉన్న హిడెన్ హాట్స్ రెస్టారెంట్ లో ఉన్న విషయం తెలుసుకున్న సురేష్ అలియాస్ సూరి మరో నలుగురితో కలిసి సూరి బీర్ బాటిల్ తో విచక్షణారహితంగా దాడి చేసి తలకు తీవ్ర రక్త గాయాలకు గురి చేశారు. దీనిని వీడియో చేసి సోషల్ మీడియా నందు వైరల్ చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ నెల 12వ తేదీగౌరవ మోహన్ వై.ఎస్.జగనమోహన్ రెడ్డి ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియా నందు బాగా వైరల్ దీనిపై హిందూపురం 1వ పట్టణ పోలీసు స్టేషన్ లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దీనికి తోడు ముద్దాయి గౌరవ మోహన్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. కాగా తర్వాత 12వ తేదీ మధ్యాహ్నం గౌరవ మోహన్ ఫిర్యాదు మేరకు హిందూపురం 1వ పట్టణ పోలీసు స్టేషన్ లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి సురేష్ అలియాస్ సూరి, శివకృష్ణలను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఇకపోతే అదే రోజు సాయంత్రం బోయ లోకేష్, నవీన్ కుమార్ మరికొంత మంది చేతిలో ఐరన్ రాడ్డుతో గౌరవ మోహన్ బావమరిది ఇంట్లోకి అక్రమ ప్రవేశం చేసి, గౌరవ మోహన్ కనిపిస్తే చంపేస్తామని బెదిరించడం జరిగిందన్నారు. దీనిని కూడా వీడియో చేసి సోషల్ మీడియా నందు వైరల్ చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల 14వ తేదీబోయ లోకేష్ అలియాస్ లోకేష్ వాల్మీకి, నవీన్ కుమార్ లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపామన్నారు.ఈ కేసులో ప్రధాన ముద్దాయి గా ఉన్న బోయ లోకేష్ అలియాస్ లోకేష్ వాల్మీకి పై హిందూపురం టూ టౌన్ పట్టణ పోలీసు స్టేషన్ లో రౌడీ షీట్ ఉందన్నారు. అలాగే అతని పై హిందూపురం 1వ పట్టణ పోలీసు స్టేషన్ లో నాలుగు క్రిమినల్ కేసులు కూడా ఉన్నాయని డీఎస్పీ చెప్పారు. అలాగే హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో అతని పై ఒక క్రిమినల్ కేసు ఉందన్నారు. వాల్మీకి లోకేష్ పై మొత్తంగా ఆరు క్రిమినల్ కేసులో ఉన్నట్లు చెప్పారు.ఈ విధంగా చట్టాన్ని చేతిలోకి తీసుకుని నేరం చేస్తూ, స్వయంగా వారి చేస్తున్న నేరాన్ని వీడియోలు తీయించుకుంటూ సోషల్ మీడియా ద్వారా వారి నేరాన్ని వైరల్ చేయడం వల్ల నేర ప్రవృత్తి నేరస్తులకు పెరుగుతుం దన్నారు. దీని కారణంగా ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉంటుందన్నారు.ఎట్టి పరిస్థితిలోనూ ఇలాంటి చర్యలను వదిలే ప్రసక్తే లేదన్నారు. నేరం చేయమని రెచ్చగొట్టే వారిని కూడా వదిలేది లేదని ఆయన చెప్పారు.వ్యక్తిగత దూషణ కూడా సహించేది లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో మీడియా, రాజకీయ నాయకులు, ప్రజలు అందరూ నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులకు సహకరించాలని డిఎస్పీ కోరారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్ధన్ పాల్గొన్నారు.

## సివిల్ సప్లయస్అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: ఎమ్మెల్యే పులివర్తి నాని..!

### గత పాలనలో చేసిన తప్పిదాలనుపునరావృతం చేయకండి..

ప్రజా భూమి ,చంద్రగిరి:



తిరుపతి రెవిన్యూ డివిజనల్ ఆఫీస్ నందుప్రజా సమస్యల పరిష్కార వేదికలో సివిల్ సప్లైస్ అధికారులతో సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసివిల్ సప్లయస్ లోఅవకతవకలు నా దృష్టికి వస్తున్నాయి.అధికారు లందరూ బాధ్యతగా మెలగండి.రేషన్ బియ్యం పంపిణీలలో సి ఎస్ డి టి లు నిక్కచ్చిగా ఉండాలని,డీలర్లకుబియ్యంఇచ్చేటప్పుడు సరైన తూకాలతో ఇవ్వండి.రేషన్ బియ్యాన్ని కూడా బీరు ఫ్యాక్టరీలకు అమ్ముకున్న ఘనత గత వైసిపి నాయకులదని,ప్రతి రేషన్ కార్డుదారునికి రేషన్ సరుకులు అందేలా చూడాలని,సి ఎస్ డి టి లకు ఇబ్బందులుఉంటే మీ పై అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలను పరిష్కరించుకోండితెలిపారు.ఎమ్మార్వోలు రేషన్ షాపులను అప్పుడప్పుడు తనిఖీలునిర్వహించాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజాసమస్యలను త్వరితగతంగాపరిష్కరించాలని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రస్థాయి పలు బాధ్యతలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.కుచెందినపలువురునియమితులయ్యారు.ఈ సందర్భంగా ఏలూరు లో జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రస్థాయి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ , పురోహిత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దేవులపల్లి రామ పవన్ కుమార్ శర్మ , రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా శ్రీధర సాయి సుబ్బారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వాడల కృష్ణ ప్రసాద్ శర్మ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమం ,వారి సమస్యలపై పేద బ్రాహ్మణులకు అండగా ఉంటామని అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటామని తెలిపారు.

## భారతదేశానికితలమానికంగా నిలిచిన యోధుడు డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం దరిమడుగు గ్రామం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుక నవభారత రాజ్యాంగ నిర్మాత,న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త,ప్రపంచ జ్ఞానీ భారతదేశ దిక్సూచి,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు దరిమడుగు గ్రామం నందు గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాల మహానాడు ఐక్యవేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్,బహుజన సైన్యం అధ్యక్షులు జనుమాల నాగయ్య,మాల మహానాడు నియోజకవర్గం ఇంచార్జి బిల్లా ఇజ్రాయల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కాటమాల రాహుల్,టూ టౌన్ ఎస్ఐ డాక్టర్రాజమోహన్రావు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల బాబు హాజరై,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ... సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కాటమాల రాహుల్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ దిక్సూచిలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచారని కొనియాడారు.టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్రావు మాట్లాడుతూ నిమ్న జాతులు అభివృద్ధి చెందాలంటే అది ఒక్క విద్యతోనే సాధ్యమవుతుందని తెలిపారు.మాల మహానాడు ఐక్యవేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఐకమత్యంతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు. చింతగుంట్ల బాబు మాట్లాడుతూ నేటి తరం యువత అంబేద్కర్ ను ఆదర్శం గా తీసుకోని ఆయన చూపిన మార్గం లో నడవాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు.అనంతరం బహుజనులందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో టీచర్ ఎర్రయ్య,గద్దె కాశయ్య,ఓబినబోయిన రామాంజనేయులు,మంచే ఏలియా,నూతలపాటి రాజు, దార్ల రత్నకుమార్,కల్వకుంట్ల అబ్రహం,నారాయణ రావు, రామాంజనేయులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677